Reg. No. 1118. విడిపత్రిక అణ్ణర

ఆంధ్రపత్రిక

315852

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Thursday, 25-11-1943 No. 198

లెబనాన్‌లో శాంతి సమకూరినది—కాని

ఫ్రాన్సు వాగ్దానాలగురించి కాట్రూ ప్రకటన

కెయిరో, నవంబరు 25:—

లెబనాన్ ప్రెసిడెంటు, ప్రధాని, ఇతర మంత్రులు తమ తమ కార్యస్థానాల్లో పని చేస్తున్నారు, అని నిన్నటిరాత్రి ప్రచారశాఖ ప్రకటన తెలుపుతోంది. ఆ ప్రకటనలో ఇంకా ఇల్లాగుంది. పైవారిని ఫ్రెంచివారు లెబనాన్ పరిపాలకులుగ పరిగణిస్తున్నారు. బ్రిటిషు అధికారులు వారినే అంగీకృతమైన ప్రభుత్వముగ చూచుచున్నారు. పరిస్థితులు మామూలుగానే వున్నవి. ఒక్క సిద్ధాంతము మాత్రము ఇంకను తేలలేదు. తమ రాజ్యాంగాన్ని సవరించుకోవటానికి లెబనీస్ ప్రభుత్వానికి అధికారము వున్నదా లేదా అనేది నిర్ధారణకాలేదు. ఆ హక్కు వారి కిచ్చినటుల ఇంతవరకు ఫ్రెంచివారు రేడియో సూచనను కనుపరచలేదు.

ఫ్రాన్సు తన వాగ్దానాలను వదులుకోలేదు

లెబనీస్ ప్రజల నుద్దేశించి కాట్రూ సేనాని బుధవారంరాత్రి ఈ క్రింది బ్రాడ్‌కాస్టు గావించాడు:— నిర్మూల మైనర్నినదానిని ఫ్రాన్సు పునర్నిర్మాణము చేసినది. పూర్వవాగ్దానాలను, బాధ్యతలను, విధులనువదలుకొనలేదు. ఫ్రాన్సును నమ్ముకోండి. అది మీ హక్కులను స్వాతంత్ర్యాన్ని కాపాడుతుంది. ఫ్రాన్సుయొక్క ఔన్నత్యమును పూర్వప్రాభవమునుమీరందరూ తప్పకగౌరవిస్తారనే నమ్మకం ఫ్రాన్సు కున్నది.

లెబనీసు ప్రెసిడెంటుకు కాట్రూ చెప్పినది

కాట్రూసేనాని, నేటి వుదయం లెబనీస్ ప్రెసిడెంటును చూచాడు. చూచి, ఫ్రెంచి జాతీయ సంఘంవారి నిర్ణయాన్ని అధికారరీత్యా అందజేశాడు. దాని ప్రకారం లెబనానులో తిరిగి రాజ్యాంగం యథాప్రకారం నడవవలసివుంది. ప్రెసిడెంటు భవనానికి వెలుపల పెద్ద సమూహంచేరి పాటలు పాడుతూ కేరింతలు కొడుతున్నారు. ఉత్సాహ సూచనగ ఆకాశంలోకి తుపాకుల కాల్చారు. కొండ జాతులవారు వారినింత వింత వేషములతో పీఠుల వెంట కెండాలతో కత్తి సాముచేస్తూ తిరిగారు.

కాట్రూడమాస్కస్ ప్రయాణం

కాట్రూసేనాని రేపు డమాస్కస్ వెడుతున్నాడు. ఇవాళ వుదయం ప్రెసిడెంటు భారీ నిరాడంబరుడు చూచినపుడు ఆక్టింగ్ ఫ్రెంచి డెలిగేట్ జనరల్ చాటెగ్నూ కూడా కాట్రూ వెంటవున్నాడు.

బీరూటులో ప్రశాంతపరిస్థితి

ప్రధాని కోర్కె ననుసరించి బీరుట్‌లో అంగట్లుఅన్నీ తెరిచారు. ట్రాములు యథా

(4 వ పేజి చూడుడు)

భారత క్షామపరిస్థితికి రాజుగారి సానుభూతి

సంగ్రామానంతర పునర్నిర్మాణం

వెస్టమినిస్టరు, నవంబరు 24:—

జార్జిరాజుగారు రాణీగారితో సహా పార్లమెంటు సభకు విచ్చేసి పార్లమెంటు యొక్క తొమ్మిదవ సమావేశమును ఉపక్రమిస్తు ఉపన్యసించారు. శత్రువినూన దాడులవల్ల కామన్సు సభాభవనము ధ్వంసమైనందువల్ల అప్పటినుంచీ రాజుగారి ముస్తాబు మందిరంలోనే ప్రభువులు సమావేశమవుతూ ఉన్నారు. ఆ మందిరంలోనే ఉపక్రమణ ఉపన్యాసం జరిగింది.

నిన్న పార్లమెంటు సమావేశాన్ని సమాప్తిచేస్తూ రాజుగారు ఉపన్యసించినప్పుడు భారతదేశాన్నిగూర్చి ఇలా చెప్పారు:—

భారత క్షామము

ఇంగ్లాండులోని ప్రజలు యుద్ధమునకై కష్టించి కృషిచేస్తున్నారు. మా అధినివేశ రాజ్యాలలోని ప్రజలున్నూ మా బలసరాజ్యాలప్రజలున్నూ, భారతదేశంలోని ప్రజలున్నూ ఆదేవిధంగా యుద్ధవిజయమునకై కష్టించి కృషిచేస్తున్నారు. ఈ యుద్ధం మూలంగా నా భారతదేశ ప్రజలకు చాలామందికి చాలా యిక్కట్టులు సంభవించాయి కాని, ఇంగ్లండు ప్రభుత్వమువారు ఈ విషయమై శ్రద్ధవహించి కొన్ని ప్రతిక్రియలను చేస్తున్నారు. ఇందువల్ల భారతదేశములోని కొన్నిప్రాంతాలలో సంభవించిన ఆహారపదార్థముల కొరతను తొలగించుటకు ఇండియా ప్రభుత్వమువారికి ఇంగ్లాండు ప్రభుత్వం తోడ్పడగలదు. రాజుగారు నిన్నటి ఉపన్యాసమును లార్డుచాన్సెలరు సైమను ప్రభువుగారు సభలో చదివారు.

(4-వ పేజి చూడుడు)

డిటిన్యూలకు న్యాయవిచారణ

స్టేటుకౌన్సిలు సభలో కుంజ్రూపండితుని వాదము

ప్రభుత్వ సభ్యుని ప్రాతికూల్యము



న్యూఢిల్లీ, నవంబరు 25:—

దే. ర. నిబంధనలను ఈ క్రిందివిధముగా సవరింపవలెనను తీర్మానమును పండిత కుంజ్రూగారు ప్రతిపాదించిరి. (1) డిటెన్షనుకు కారణములను డిటిన్యూలకు తెలుపవలెను. ఆరోపణల కన్నిటికి డిటిన్యూలు సమాధానముపంగ వీలగు వివరముల నన్నిటిని ప్రభుత్వమువారు తెలుపవలెను. (2) న్యాయవాదులతో సంప్రదించు అవకాశమును డిటిన్యూల కొసంగవలెను. (3) తమ ఆరోపణను, డిటిన్యూ లొసంగు సమాధానమును ఒక న్యాయమూర్తియెదుటగాని, కొందరు న్యాయమూర్తులయెదుటగాని, దగ్గరనున్న హైకోర్టుయెదుటగాని వుంచి ప్రతికేసును విచారించి నివేదిక పంపవలెనని కోరవలెను.

కుంజ్రూగారి ప్రతిపాదనము

డిటెన్షనుకు కారణములు వివరముగా తెలుపవలెనను సూత్రము 1818 సం॥ 3 వ నియమములో నంగీకరింపబడెను. ఈ సూత్రముననుసరించియే నేనీ తీర్మానమును ప్రతిపాదించుచున్నాను. డిటెన్యూల కేసులను పరిశీలించుటకు బ్రిటనులో నొకసలహా సంఘ మేర్పరుపబడినది. భారతదేశములో కొన్ని రాష్ట్రీయ ప్రభుత్వములు డిటిన్యూలకేసులను పునర్విచారించుచున్న మాట వాస్తవమే. ఈపద్ధతి నాకు సంతృప్తి కలుగజేయలేదు. ప్రభుత్వమువారు చూపిన సాక్ష్యముపై న్యాయవిచారణ సంఘము నిర్ణయ మొసగవందు నవకాశముండవలెను. బ్రిటిషు సామ్యుననుసరించి యిట్టి కేసులను విచారించుటకు స్వతంత్ర విచారణ సంఘ మేర్పరుపవలెను.

హోంమెంబరు ప్రత్యుత్తరము

దేశభద్రత క్షేమమువిషయమున కార్యవర్గమువారు తమ బాధ్యతను నిర్వర్తించిన మీదట యేమిచేయవలెనో నిర్ణయించుటకు ఒక న్యాయవిచారణసంఘ మేర్పరుపవలెను సిద్ధాంతమును నేను అంగీకరింపజాలను. న్యాయస్థానములకు అపీలు చేయుటవల్ల చాలా ప్రయోజనములకలవని నేనంగీకరింతును. 26 రూలు సవరించి గావింపబడిన వుత్తరువులపై యిటీవల కొందరు అపీలుచేసిరి. ఆ సందర్భమున హైకోర్టులు చెప్పినదానిని ప్రభుత్వమువారు శ్రద్ధతో గమనించిరి. కాని అత్యవసర సమయములలో కార్యవర్గమువారు చేలాయించు అధికారములకు న్యాయస్థానములు ప్రతికూలముగా లేవని సదరు కోర్టుల తీర్పులవలన స్పష్టమగుచున్నది. బ్రిటనులో నేర్పరుపబడిన సంఘములు న్యాయవిచారణసంఘములు కావు. కార్యవర్గము వారి దృక్పథమునుండి విచారించు సంఘములే. న్యాయవిచారణసంఘ మేర్పరుచుచో ఆచరణలో కొన్నియిబ్బందులు కలుగవచ్చును, సలహాసంఘము కేసులను పునరాలోచించు సూత్రమునకు మాకు బలియమను అభ్యంతరములేదు. కాని కార్యవర్గముకంటె నిష్పాక్షికముగా విచారింపగలకమిటీ నేర్పరుప వీలగునాయను విషయము సందేహము. డిటిన్యూలకు కారణములు తెలుపవలెనను సూత్రమునకు మాకు ఆక్షేపణలేదు. ఈవిషయమును గత ఆగస్టులో విచారించితిమి. ప్రభుత్వనిర్ణయములేవో తెలుపజాలను. న్యాయవాదులను చూచుటకు డిటిన్యూలకవకాశ మొసంగబడుచున్నది. మామూలు ఇంటర్వ్యూల కివ్వి అడ్డువచ్చుటలేదు. అక్టోబరు 1 తేదీన 8000 మంది డిటెన్షనులో నుండిరి. ప్రభుత్వమువారు తమంతట దామే 7,756 మందిని విడుదల చేసిరి. న్యాయవిచారణసంఘ సలహాలేకనే ఈ విడుదలలు జరిగెను. అవసరమైన దానికంటె యెక్కువకాలము డిటిన్యూలను నిర్బంధములో నుంచుటలేదని యిందువల్ల స్పష్టమగుచున్నది. కాని స్థితిగతులు పాటునకు వచ్చెనను వాదమును నేను అంగీకరింపజాలను. యుద్ధము సమాప్తమగు లోపల నేమి జరుగునో యెవ్వరు చెప్పజాలరు. జపానువారు యింక ఓడిపోకుండ నున్నారు.

చర్చ రాబోవు సమావేశమువరకు వాయిదా పడినది. ఇంతటితో సమావేశము ముగిసెను.

పత్రికలపై నిర్బంధములు

స్టేటుకౌన్సిలులో తీర్మానం వీగిపోయినది

న్యూఢిల్లీ, నవంబరు 24:—

యుద్ధమునకు సంబంధించిన వార్తా ప్రచురణముపై విధింపబడిన నియమనిషేధములను ముఖ్యముగా భారతదేశ ఆంతరంగిక రాజకీయ పరిస్థితులకును, ఆర్థికశ్రేయస్సుకును సంబంధించిన వార్తాప్రచురణపై విధింపబడిన నియమనిషేధములను తొలగింపవలెననియు, ఈ పద్ధతినే రాష్ట్రీయప్రభుత్వము లవలంబించునట్లు ప్రోత్సాహము చేయవలెననియు కోరుచు నేడు పండిత కుంజ్రూగారు ప్రతిపాదించిన తీర్మానమును స్టేట్ కౌన్సిలు సభవారు వోటులేకుండ నిరాకరించిరి.

తీర్మానమును ప్రతిపాదించుచు పండిత కుంజ్రూగారిట్లు చెప్పిరి:—

పత్రికలపై విధింపబడు నియమములవిషయమున కేంద్రప్రభుత్వ విధానమునకును రాష్ట్రీయ ప్రభుత్వ విధానమునకును సమన్వయభావము లేకున్నది. పంజాబులో ఆల్ ఇండియా రేడియోవారు బ్రాడ్‌కాస్టు చేయువార్తలను సైతము ప్రచురింపనివ్వకున్నారు. బెంగాలులో క్షామపరిస్థితులను ప్రచురింపరాదని పత్రికలపై నియమము విధింపబడినది. క్షామవిషయమై విదేశలేఖకులు పంపువార్తలనుగూడ పరిశీలించుచున్నారు. అమృతబజారుపత్రిక, సమాజ్, సింధుఅబ్జర్వరుపత్రికలపై యిట్టినియమములు విధింపబడినవి. తమకు స్వాతంత్ర్యముండవలెనని చిరకాలమునుండియు పత్రికలు వాంఛించుచున్నవి. ఈ స్వాతంత్ర్యమును పత్రికలు అనుభవించుట కవకాశ మొసంగవలెను.

నాజీల కాఠిన్యమును వదలవలెను

వి. వి. కలికర్ గారు తీర్మానమును సమర్థించుచు నాజీలు విధించు నియమములవంటి కఠిననియమములను విధింపరాదని చెప్పెను. భారతపత్రికలపై విధింపబడిన నియమములు చాలా అనర్థదాయకములని తెలుపుట కాయన పార్లమెంటు సభ్యుడగు మేజర్ గ్రిఫిత్సుగారు చెప్పియుండిన మాటలనుల్లేఖించెను. ప్రభుత్వమువారు తమ వైఖరిని మార్చుకొని నియమములను సవరించుకొందురుగాకయని ఆయన కోరెను.

హోం కార్యదర్శి ప్రత్యుత్తరము

హోం డిపార్టుమెంటు కార్యదర్శి యగు కాన్రాన్ స్మిత్ గారు తీర్మానము యెడల సానుభూతి వెలిపి యిట్లనెను:—

దేశభద్రతకు, యుద్ధనిర్వహణకు అనుగుణముగా నున్నంతవరకు పత్రికా స్వాతంత్ర్యమును రక్షించుటయే ప్రభుత్వ విధానమై యున్నది. ఇట్టి తీర్మానమునకు ప్రపంచములో యే ప్రభుత్వము కట్టుబడియుండదు. ఐనను, ప్రభుత్వవిధానము తీర్మానోద్దేశ్యమున కనుగుణముగానే యున్నది. పత్రికలు తమంతట దామే విధించుకొను నియమములపై నాధారపడియుండుటయు, ప్రెస్ అడ్వయిజరీ కమిటీ

(2) పేజి చూడుడు

టోకియోదాడికి సోపానం

గిల్బర్టు ఆక్రమణగురించి అడ్మిరల్ నిమిట్జ్ ప్రకటన

పెరల్ హార్బరు, నవంబరు 24:—

పసిఫిక్ నౌకాదళ సర్వసేనాని అడ్మిరల్ నిమిట్జ్ పత్రికాప్రతినిధుల సమావేశంలో ఇల్లా చెప్పాడు:—'టోక్యోపై దాడి వెడలటానికి గిల్బర్టుదీవుల ఆక్రమణ ఒకసోపానం. రెండ్రోజులలోనే అన్నిమార్గాల ప్రయత్నించటానికి తగిన అంగబలం, అర్థబలం మనకు లభించగలవు. తుదకు జపాను చైనాలోంచి ఓడిపోతుందని నా నమ్మకం. చైనాలో కావలసినంత అంగబలంవుంది. చక్కని విమానాశ్రయాలున్నాయి. జపానుకు దగ్గరగానూ వుంది. టోక్యోపై దండయాత్రకు చైనా ఒక మార్గం!

జపాను బలాబలాలు

'1949 వరకు జపాను నిలువగలుగుతుందా అంటే నాకు మాత్రం నమ్మకం లేదు జోస్యం చెప్పటానికి నా కిష్టంలేదు. కాని పసిఫిక్‌లో మనసేనలు గత విజయాలతో సంతృప్తిచెంది వూరకుండవని మాత్రము చెప్పగలను. చైనానుంచి దెబ్బతీసే నుండు పసిఫిక్‌లో పెద్దసంగ్రామం జరగవచ్చు. జపాను తలపడవచ్చు. మన నౌకాదళాన్ని ఎంతమాత్రం తగ్గించకూడదు. జపాను నౌకాపరం కురైలీదీవుల మొదలు జపానుదగ్గరా, ఫిలిప్పైన్స సమీపాన, సాల్మనుదీవులు డచ్చి ఈస్టిండీస్ మాండేటెడ్ దీవులు ప్రాంతాల చెల్లాచెదరుగా ఇప్పుడు వున్నది గిల్బర్టు దీవులు మనచేతుల్లో భద్రంగావున్నాయి ఇంక త్వరలో శత్రుశేషాన్ని పూడ్చెయ్యాలి.

రాబాల్‌పై దాడిలో జపాను యుద్ధనౌకలు చిన్నవి చాలా దెబ్బతిన్నవి. అందువల్లనూ, మన లక్ష్యమేదో తిన్నగా తెలుసుకోలేకపోవటంవల్లను జపాను తన నౌకాదళాన్ని పంపలేదు. శత్రువులు మనయుద్ధనౌకలను ముంచివారన్నమాట అబద్ధం.

గిల్బర్టు దీవులలో మన బలాలను స్థిరపరచుకొని మార్షల్స్ దీవులలోకి పోవచ్చును. జపాను నిస్పృహతో జరిపిన తిరుగుదాడివలన శత్రు నౌకాదళాన్ని వెతికి వెతికి నాశనం చెయ్య నక్కరలేకుండా ఒకేసారి రచ్చినవాటిని తుడిచి పెట్టటానికి వీలైందని ఒక నౌకోద్యోగి చెప్పాడు.

నాల్గు జపాను డిస్ట్రాయర్ల నాశనం

లండను, నవంబరు 24:—

ఉత్తర సాల్మన్సులో నాల్గు శత్రు డిస్ట్రాయర్లు ముంచబడినవనీ, ఒకటి చెడగొట్టబడనవని పైరతి పసిఫిక్ మిత్రకార్యాలయ వార్త తెలుపుచున్నది. ఈ సంఘటన గాబాల్ బోగెన్‌విల్లీలమధ్య జరిగెను. అమెరికన్ యుద్ధనౌక లేవీ ఇందు దెబ్బ తినలేదు.

శత్రువర్తకనౌక ముంపు

జపానుడిస్ట్రాయర్లు ఆరుగా వచ్చినవి. ఇందు ఒక్కటిమాత్రం దెబ్బ తప్పించుకొన్నది. వీటికి పూర్వము జపాను యుద్ధనౌకలు నడచినవి. బోగెన్‌విల్లిలో మిత్రసేనలు ముందంజవేసి 75 జపాను సైనికులను చంపినవి. హెల్మ్ హెరా కావల 8 వేల టన్నుల ఒక జపాను వర్తకనౌక ముంచబడెను.

కీవుకుపశ్చిమంగా జర్మనులు విజృంభిస్తున్నారు

ఇతరప్రాంతాల్లో రష్యనుల పురోగమనం

మాస్కో, నవంబరు 24:—

కీవుకు పశ్చిమంగా సుమారు 40 తక 45 మైళ్లదూరంలో ఇప్పుడు యుద్ధం అతితీవ్రంగా జరుగుతోంది. కొత్త జర్మను సేనలు అక్కడికు వచ్చాయి. గత కొలదిదినాలలో చాలా జర్మను టాంకుదళములు అక్కడకు వచ్చి తీవ్రంగా పోరాడుతున్నాయి. జర్మను విమానాలు విశేషంగావచ్చి చాలా ఉగ్రంగా యుద్ధం చేస్తున్నాయి. నీపరు నదికి ప్రిపెటు నదికి మధ్యనున్న త్రికోణాకార ప్రాంతములోనికి జర్మనుసేనలు చొచ్చుకొని పోవలెనని ప్రయత్నిస్తున్నాయి. రష్యను సేనలిప్పుడు మోజీనుకు 25 మైళ్లు తూర్పుగా ఉన్నాయి. వెలీకీబోరు అనే పట్టణాన్ని రష్యనులు పట్టుకొనుటవల్ల మోజీరుకు 25 మైళ్ళదూరంలో రష్యనులు చేరగలిగారు.

కీవు ప్రాంతంలో సంకుల సమరం చేస్తున్నారు. ఉభయ సేనలు కలియబడి పోరాడుతున్నాయి. 11 రోజులనుంచీ ఇక్కడ పోరాటం జరుగుతోంది. జిటామీరుకు తూర్పుగా జర్మను సేనలు 35 మైళ్లవెడల్పురంగంలో పోరాడుతున్నాయి.

కీవుకు 40 మైళ్లు పడమరగా వున్న బ్రూసిలోవువద్ద ఇప్పుడు యుద్ధం తీవ్రంగా సాగుతోంది. అక్కడనుండియే రష్యను సేనలు వెనుకకు మరలిపోయినవి. కాని నిన్నటి రష్యను ప్రభుత్వ ప్రకటితవార్తలను బట్టి చూడగా కీవుకు పడమట 60 మైళ్ళ దూరమునవున్న ప్రదేశంలో రష్యనుసేనల పోరాడుతున్నవని కాన్పించుచున్నది.

జిటామీరుకు 10 మైళ్లు ఉత్తరంగా వున్న చెర్నియాగోరు ప్రాంతంలోకూడా రష్యనుసేనలు వెనుకకుపోయినాయి. రష్యనుసేనలు మూడారు వెనుకకుపోవలసిన వైనవి.

కీవుప్రాంతంలో జర్మనులు కొంతవరకు ముందుకు చొచ్చుకొని రాగల్గినప్పటికీ, అందువల్ల వారికికలిగే విశేషప్రయోజనం ఏమీ లేదని రష్యాసైనిక వ్యవహార విమర్శకుడు అన్నాడు. రష్యనుసేనలను జర్మనులు నలువైపుల ఆవరించి దిగ్బంధనం చెయ్యడం లేదు. రష్యనుసైనిక శ్రేణిని ఛేదించడం కూడా లేదు. కనుక జర్మనులు ముందుకు తోసికొని రావడంవల్ల రష్యనుసైనిక శ్రేణియొక్క బలము క్షీణించడంలేదు.

క్రిమెంచుగ్గుప్రాంతంలో క్రివోగ్రాడు జిల్లా ముఖ్యపట్టణమైన అనుస్త్రీమకును రష్యనులు ఆక్రమించారు. ఇది క్రిమెంచుగ్గుకు దక్షిణంగా 15 మైళ్లలో ఉంది. నికోపోలు వైపుకున్నూ జ్నామెంకా వైపుకున్నూ రష్యనుసేనలు ముందుకుపోతున్నారు.

గోమెలుకు ఉత్తరంగా సోజ్ నది కుడి యొడ్డున రష్యనులు తమస్థానములను బాగా బలపరచుకొనుచున్నారు.

లెబనాన్ ఇండియాల సామ్యం

బ్రిటిషు రాజకీయవర్గాల అభిప్రాయం

లండను, నవంబరు 24:—

లెబనాన్ స్వాతంత్ర్య హక్కును బలపరుస్తూ బ్రిటిషు పత్రికలన్నీ వ్రాస్తున్నవి. లెబనాన్ ప్రతిష్టంభనను పరిష్కరించటానికిఒక ప్రత్యేక అంతర్జాతీయ కమిషనును రియమించుట మంచిదని బ్రిటిషు రాజకీయ వేత్తలు రాజకీయ విమర్శకులు సూచిస్తున్నారు. లెబనాన్ వ్యవహారములకు భారతదేశ వ్యవహారాలకు రాజకీయ వర్గాలవారు సామ్యంతీస్తు లెబనాన్ విషయమున ఏధర్మసూత్రం వర్తించునో అదేవిధమున అది ఇండియాకుకూడా సమానముగనే వర్తించునని అనుచున్నారు.

మాస్టీ దంపతుల విడుదల

బ్రిటిషు కార్మిక వర్గాల అసమ్మతి

లండను, నవంబరు 24:—

బ్రిటిషు కార్మికపక్షపు కార్యవర్గము లేబరు యూనియను కాంగ్రెసు కార్యవర్గములు సర్ ఆస్వాల్డు మాస్లీ, లేడీ మాస్లీగార్లను హోముశాఖ కార్యదర్శి హెర్బర్టు మారిసన్‌గారు విడుదల చేసినందుకు విచారం తెలుపుతూ యీదినం ఒక తీర్మానం గావించెను. మారిసన్‌గారి చర్యను అంగీకరియంటలేదని లేబరు యూనియను కాంగ్రెసు తీర్మానం తెలిపెను.



ఆంధ్రా ఛేంబర్ ఆఫ్ కామర్సు లిమిటెడ్.,

జె. ఎం. ఐ. ఎ., బిల్డింగ్సు, 9, ఆర్మీనియన్ వీధి, జి. టి. మద్రాసు.

ఆంధ్ర మాన్యుఫాక్చరర్లు, వర్తకులు, ప్రొడ్యూసర్ల సమావేశము పై సమావేశాన్ని వచ్చేసంవత్సర ఆరంభంలో మద్రాసునందు జరుపుటకు ఆంధ్రా ఛేంబర్ ఆఫ్ కామర్సువారు తీర్మానించియున్నారు.

ఆంధ్రకళలు, పరిశ్రమల ప్రదర్శనముకూడ జరుపబడును.

వివరములకు దయచేసి ఛేంబరుకు వ్రాసి తెలిసికొనగోరెదను.

గో॥ నారాయణదాస్ గిర్ధరదాస్, ప్రెసిడెంటు. | టి.వి. యతిరాజులు శెట్టి, బి.ఏ., ఆనరరీ శెక్రటరీ.

నోటీసులు

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 170 of 1943.

వాది:—ఎం. నటరాజయ్యర్,
ప్రతివాదులు:— పల్లా చిన్న కీచ కుప్పంగ్రామం, వి. సుబ్రహ్మణ్యరెడ్డివగైరా. వి. సుబ్రహ్మణ్యరెడ్డికి:

పైవాది తనకు చేరవలసిన అడుమాన మొత్తం రూ. 588-14-3 ను రాబట్టు కొనుటకై చేసియుండు దావా నీ నోటీసుకుగాను 2-12-43 తేదీకి వాయిదా వేయబడి యున్నదని తెలియచేయడమైనది.

చిత్తూరు, } ఎన్. కె. వీరరాఘవన్,
23-11-43. } వాది అడ్వొకేటు.

కర్నూలు డి॥ ము॥ కోర్టులో
O. S. 852/1941 I. A. 382/1943

అర్జిదారు:—తొమ్మండ్ల వెంకటశిద్దయ్య. రెస్పాండెంట్లు :—1. పాతిరెడ్డిగారి పెద్ది నారాయణరెడ్డి వగయిరా,

ఈ నెంబరులో అర్జిదారు ఫైనల్ డిక్రీకి (పార్టిషన్‌కుగాను) పై అర్జీని పెట్టినారు. అందుపైన 1-2 రెస్పాండెంట్లకు 23-12-43 తేదికి నోటీసుకు వాయిదా వేశారు. ఆదినం పగలు 11 గంటలకు కోర్టులో హాజరై ఆక్షేపణ మనవి చేసుకోవచ్చునని తెలుపడమైనది.

యం. పార్థసారథి మొదల్యారు,
అర్జిదారు వకీలు

రీగల్ వండర్ స్టోన్

సాటిలేని రేజర్ బ్లేడ్ షార్పెనర్

* క్రొత్త రేజరుబ్లేడ్లు ఖర్చు తగ్గించును.
* కొలది తడవాలలోనే బాగుగా పదును నెక్కించును
* మీ జీవితకాలమంతా పనిచేస్తుంది.
* నిత్యఖర్చు లేమీ వుండవు.
* మిక్కిలి చౌక.
* ఉపయోగించడం చాలా సులువు.
* సేఫ్టీ రేజరును వాడు ప్రతివారికి తప్పనిసరిగా అవసరమైనది.
* అన్నిరకాల రేజరుబ్లేడ్లకు పదునుపెట్టును.

పెద్దషాపు లన్నింటిలోను అమ్మబడును.

రీగల్ యేజన్సీస్, పో. బా. 3, వెల్లూరు (నార్తు ఆర్కాటు).

దిగువ డిస్ట్రిబ్యూటర్ల వద్దగూడ స్టాకు లభించును :

మెసర్సు జి. జి. జైన్ స్టోర్సు, 5/6, బజార్ రోడ్డు, మైలాపూరు, మద్రాసు.
,, శ్రీ దుర్గా ఏజన్సీస్, గాంధీపేట, గుంటూరు, (ఎం. ఎస్. ఎం.)
,, ఆంధ్రాజనరల్ స్టోర్సు, మచిలీపట్నం బాడపల్లి గంగాధర శర్మగారు, మెయిన్ రోడ్డు, ఏలూరు, (పశ్చిమగోదావరి).
మెసర్సు అబ్దుల్‌కరీం అండ్ కో., విజయనగరం (బి. ఎన్. ఆర్.)
మెసర్సు యాసిన్ జనరల్ స్టోర్సు, మెయిన్ బజారు, కర్నూలు.
మెసర్సు జి. కృష్ణ & సన్సు, అనంతపురం.

భోజనానంతరం నిద్దరమత్తు?

ఇది దడుపులో చేరిన అన్నం వల్లనే కద్దుంది. ఆపొట్ట వాయువును పుట్టించి, ఆరోగ్యాన్ని చెడగొట్టుతుంది. బైసురేటెడ్ మగ్నీషియా, 'Bisurated' Magnesia తూర్పుంబక చమురాదమునకు నేర మాత్రలుగాని పుచ్చుకోండి. బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia అజీర్ణాన్ని పోగొట్టి, బాధపడువారిందును. బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia చిన్నపిల్లలు మంచి ఆరోగ్యంగా వుంచుతుంది. కొమిద్దు లందరివద్దను దొరకును.

వైసురేటెడ్ మెగ్నీషియా

కం. 818. V.

ఘనసారపంచదిసి

చెరుపు, పసిమి, తెలుపుగల శెగలు, మూత్రపిండం, స్త్రీల కుసుమవ్యాధులకు వజ్రాయుధం. అనుపానమునకు చందిని అత్తరు సహా పెట్టు రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-0.

పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరి దేపి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

స్వభాను సం॥ కార్తీక బ॥ చతుర్దశి 1943 సం॥ నవంబరు 26 శుక్రవారం

శు॥ నక్షత్రం రా॥ 10-50 స్వాతి ఉ॥ 7-44 వర్జ్యం మ॥ 1-24 ల 3-1 కు.

బ॥ అమా॥ నవంబరు 27 శనివారం

శ॥ అమా॥ రా॥ 10-17 విశా ఉ॥ 8-3 వర్జ్యం ఉ॥ 12-2 ల 1-38 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ కార్తీక బ॥ త్రయో॥ గురువారము

డిటిన్యూలు - న్యాయవిచారణ

దేశరక్షణశాసనముక్రింద, విచారణలేకుండ నిర్బంధమునం దుంచబడు 'డిటెన్యూ'ల కేసులకు, ఒకవిధమగు న్యాయపరిశీలన నేర్పరుచుటకుగాను నిబంధనల నవరింపవలె నని పండిత హృదయనాథ కుంజ్రూగారు సెనేటు కౌన్సిలునందు ప్రతిపాదించిన తీర్మానము అసమంజసమైన దని యెవ్వరును చెప్పజాలరు; కుంజ్రూగారి ప్రతిపాదన యందు, 'డిటెన్షన్'ను పద్ధతిని పూర్తిగ తొలగింపవలె నని కోరలేదు. కాని, ఏయే కారణములచే నట్టి చర్యనుపైకొని నదియు నిర్బంధితు నికి దెలుపవలె ననియు, తనపై గావింపబడిన ఆరోపణలకు సంజాయీషియొసగుటకు వారి కవకాశమొసగవలె ననియు, పిమ్మట అధికారు లాయారోపణలను, నిర్బంధితుల సమాధానములను గూడ పరిశీలించి అభిప్రాయ మొసగుటకు నిరవధి రాష్ట్రములలో హైకోర్టు న్యాయమూర్తిని గాని, న్యాయమూర్తుల సంఘమును గాని నియమింపవలెననియు మాత్రమే కుంజ్రూగారు కోరిరి.

భారతప్రభుత్వ దేశీయాంగ సభ్యుడగు సర్ రెజినాల్డుమాక్స్‌వెల్ గారు స్వల్పమగు ఈ మాత్రపు తీర్మానమును గూడ ప్రతిఘటించుట ఆశ్చర్యకరము. ఒకమారు అధికారవర్గమువారు నిర్బంధ మవసరమని నిర్ణయించిన పిమ్మట, సదరు సాక్ష్యముపై న్యాయమూర్తుల అభిప్రాయమును గోరుట అధికారవర్గపు ప్రతిష్ఠకును, వారి బాధ్యతలకును భంగకర మని మాక్సువెల్ గారి సందర్భమున నొక వింత వాదమును ప్రారంభించిరి. విచారణలేని నిర్బంధము లీ దేశమునకు కొత్తగాదు. 1818 సం॥పు 3-వ రెగ్యులేషను క్రింద నిర్బంధములు భారతీయులకు అపరిచితములు గావు. ఆ నిబంధనల సందర్భమున గూడ అధికారులు మొదట ఆరోపణల పరిశీలించియే నిర్బంధముల నాజ్ఞాపించెదరు. అయినను, బెంగాలు ప్రభుత్వపుట్టి కేసులలో ఆరోపణలను నిర్బంధితుని సమాధానమును ఒక న్యాయమూర్తి యెదుటనుంచి వారి సలహాసందుచున్నారు. అది అధికారవర్గపు బాధ్యతకు భంగకరమని ప్రభుత్వమువారింతవరకెపుడును భావించియుండ లేదు. ప్రస్తుత అసాధారణ యుద్ధ పరిస్థితులలో ఆంగ్లదేశమున గూడ ఇట్టి నిర్బంధములు జరుగుచున్నవి. కాని ఇచట గూడ, నిర్బంధానంతరము అధికారవర్గము వారిట్టి కేసులరికార్డును పరిశీలించి ముద్దాయిల సమాధానముల విని, నిష్పాక్షికమగు అభిప్రాయము నొసగుటకు కొందరు న్యాయమూర్తుల నొక సలహాసంఘముగ నియమించుచున్నారు. దానివలన నష్ట మెద్దియు లేదు సరిగదా, అసాధారణమగు నీ యధికారముల నధికార వర్గము దుర్వినియోగపరుచుట లేదని ప్రజల కొకవిధమగు విశ్వాసమేర్పడుటకు అవకాశము గల్గినది.

ప్రజలకు బాధ్యతవహించు మంత్రివర్గము గల ఆంగ్లదేశమున నే ఇట్టి 'నిష్పాక్షిక' విచారణ అవసరమైనపుడు, నిరంకుశాధికారవర్గముచే పాలింపబడుచున్న ఈ దేశమునందట్టి ఏర్పాటు ఎంత అవసరమో వేరుగ చెప్పనక్కరలేదు.

మాక్సువెల్లుగారీ సందర్భమున, నిర్బంధితుల కేసులను అధికారవర్గము వారే పరిశీలించి తగినంత అనుమానకారణము లేని వారిని విడచివేయుచున్నారనియు, ఇంతవరకీ విధముగ 7755 మంది విడుదల చేయబడినయు, ఇపుడిక 8 వేలకంటే ఎక్కువమంది డిటెన్యూలు లేరనియు వెల్లడించిరి. అనగా ఈ విధముగ విడుదల చేయబడిన వారు మొత్తము డిటెన్యూలలో దాదాపు సగభాగము. వీరిని నిర్బంధమునందుంచుటకు, అధికారవర్గపు దృష్టిలో కూడ తగినంత కారణము లేదనినివలన వెల్లడి యగుచున్నది. ఇక "న్యాయశాస్త్రదృష్టి"గల ఏన్యాయమూర్తియో, ఈ రికార్డుల పరిశీలించునెడ, ఇంకను ఎన్ని వేలమందిపై గల అనుమానములు అకారణములని వెల్లడియగునో యూహించుకొనవచ్చును. ఈ సంఖ్యలు, డిటిన్యూల కేసులను నిష్పాక్షికులగు న్యాయాధికారులచే పరిశీలింపజేయవలసిన ఆవశ్యకతను మరింత ధ్రువపరచుచున్నదేగాని తగ్గించుటలేదు.

సర్ ఆస్వాల్డుమాస్లేగారి విడుదలను సమర్థించుచు, కామన్సుసభయందు, బ్రిటిషు దేశీయాంగమంత్రియగు హెర్బర్టుమారిసన్‌గారు ప్రతిపాదించిన న్యాయసూత్రములకును ఇచట సర్ రెజినాల్డుగారనునరించుచున్న వైఖరికిని గల వైరుధ్యమెవరికి గాని ఆశ్చర్యము గల్గింపకమానదు. "విచారణలేకుండ నిర్బంధమునందుంచు అసాధారణమగు అధికారములను దేశరక్షణకు, తప్పని సరియైననే చప్పు, ఉపయోగింపరాద"నియు, అపద్ధర్మముగ, పార్లమెంటుచే తన హస్తములయందు నుంచబడిన ఈ యధికారమును ధర్మపథమునుండి వైదొలగి, 'వ్యక్తిగత ద్వేషప్రేరితుడనై గాని రాజకీయప్రతిపక్షుల నణగద్రొక్కుటకు గాని ఉపయోగించినయెడల, నన్ను విశ్వసించి నాకీయధికారముల నొసగిన పార్లమెంటు నకు ద్రోహ మొనర్చిన వాడనగుదు"నని యు మారిసన్‌గారి సందర్భమున కామనుసభలో ప్రకటించిరి. సర్ రెజినాల్డుగారికిని ఈ దేశమునందలి అధికారవర్గమునకును, పై ధర్మసిద్ధాంతములు, విచిత్రముగ గన్పింపవచ్చును. ఇచటి అధికారవర్గ మాసిద్ధాంతముల ననుసరించియున్నచో ఇంతమంది భారతజాతీయ నాయకులీ నిర్బంధములకు గురియైయుండుట అనంభవము; ఇన్నివేలమంది భారతీయులు విచారణలేకుండ కారాగారముల మగ్గుచుండెడి వారుగారు. అంతియగాక, అధికారులు గావించిన పరిశీలన సాష్టపమైన దేనని సర్ రెజినాల్డుగారి కంతవిశ్వాసమే యున్నయెడల, డిటిన్యూల రికార్డును నిష్పాక్షికుడగు మరియొక న్యాయాధికారి యొక్క పరిశీలనకు బెట్టుట కతడేల సంశయింపవలెనో దెలియకున్నది.

క్రిప్సు సూచనలను మార్చవలెను

సెనెటుకౌన్సిలు తీర్మానం ఆమోదించబడింది

న్యూఢిల్లీ, నవంబరు 24:—

భారతప్రజలకు అంగీకారమగువిధమున క్రిప్సుసూచనలను మార్చవలెనని కోయతీర్మానమును గోవిందలాల్ శివలాల్ గారు ప్రతిపాదించుచు యిట్లు చెప్పిరి:—

క్రిప్సుసూచనలు భారతదేశ ఐక్యతకు భంగము కలిగించుచున్నవి. భారతదేశ ఐక్యతను రక్షించునట్టియు, అన్నిసంఘములకు అంగీకారమగునట్టియు సూచనలను బ్రిటిషు ప్రభుత్వమువారు గావించియుండవలసినది. ఒకమతమువారియెడల పక్షపాతము జూపు పద్ధతిని ప్రభుత్వమువా రవలంబించుటవల్ల యిబ్బందు లేర్పడినవి. భారతదేశమును భారతీయులవశముచేయ బ్రిటిషుప్రభుత్వమువారెప్పుడు నిశ్చయించుకొందురో అప్పుడ ఈ యిబ్బందులు, ఈ విభేదము లన్నియు తొలగిపోవును.

సర్ మహమ్మద్ ఉస్మాన్

1942 సం॥ ఏప్రిల్ 28 తేదీన ఇండియా మంత్రి గావించిన ఉపన్యాసమును ఉల్లేఖించి సర్ ఉస్మానుగారి రిట్లు చెప్పిరి:—

బాధ్యతగల భారతనాయకులందరు ఒడంబడికకువచ్చి క్రిప్సు సూచనలను మార్చవలెనంటారుచో దానిని బ్రిటిషు ప్రభుత్వమువారంగీకరింతురని ఇండియామంత్రి ఉపన్యాసమువల్ల స్పష్టమగుచున్నది. ఇందు విషయమున అభివృద్ధి కలగవలసినచో భారతనాయకులే పూనుకొని ఒడంబడికకు రావలెను. క్రిప్సుసూచనలయందలి తాత్కాలిక యేర్పాటుల విషయమునను మందు యేర్పాట్ల విషయమునను భారతనాయకులు ఒడంబడికకు వచ్చుటకు అవకాశ మెంతేనికలదు. తమ ప్రయత్నములు భారతీయులకంగీకారమగునను నమ్మకంలేనప్పుడు, ఈసూచనలను మార్చవలెనని కోరుట సమంజసముకాదు. కనుక భారతనాయకులు మొదట ఒడంబడికకు వచ్చి, తరువాత సూచనలను మార్చవలెనని బ్రిటిషు ప్రభుత్వమును కోరవలెను. ఒడంబడిక యెంత అవసరమో మరియొకసారి భారతీయులకు బోధపడుచో ఈచర్య ప్రయోజనకారి యగును. ప్రభుత్వమువారు చర్యను అనధికార సభ్యులకు వదలివేసినచో, ప్రతిపాదనము వోటుకు వచ్చుచో కటస్థముగా నుందురు.

భారతరాజ్యాంగ విధానమును వెంటనే మార్చుటవసరము. కాని కేంద్రమున ఒలీయమగు ప్రభుత్వముండు టవసరమని సర్ సూటాసింగుగారు చెప్పిరి.

అన్ని పార్టీలు నిరాకరించిన సూచనను మార్చుటవల్ల ప్రయోజన మేమియని ఏ. పి. పాత్రోగారడిగిరి.

ప్రస్తుత స్థితిగతులలో నూతన రాజ్యాంగ విధానమునకు సూచనలు గావించుట నిరుపయోగము. రాష్ట్రములలో మరల బాధ్యతాయుత ప్రభుత్వములను కేంద్రమున బలీయమగు ప్రభుత్వమును యేర్పరుచుటకు యిచ్చట ప్రయత్నింపదగును. అని సర్. రామిమెనన్‌గారు చెప్పిరి.

దేశమునందలి వివిధపార్టీలు ఒడంబడికకు వచ్చినగాని ఈ విషయమును పునరాలోచింపవీలు లేదని చెప్పి బ్రిటిషు ప్రభుత్వము వారు తమ బాధ్యతను వదలుకొనవీలులేదు. 1935 సం॥పు శాసనమును అమలుచేసినప్పుడు యిట్టి ఒడంబడికకై వారెన్నడును వేచియుండలేదు అని మెహతాగారు చెప్పిరి.

హుస్సేన్ ఇమామ్‌గారు తీర్మానమును సమర్థించిరి. కాని లీగువైఖరి మారలేదనియు క్రిప్సుసూచనలయెడల లీగుకు గల ఆక్షేపణలు తొలగలేదనియు ఆయన స్పష్టముచేసెను. రాజ్యాంగ సమస్యవిషయమై బ్రిటిషుప్రభుత్వము నిర్ణయముగావించుట విధియనియు, అన్నిపక్షములవారికి అధికారము నిరాకరింపవీలులేదనియు ఆయనచెప్పెను.

తీర్మానమువోటు లేకుండ నామోదింపబడెను.

పత్రికలపై నిర్బంధము

(1-వ పేజి తరువాయి)

లతో సహకార భావమున పనిచేయుటయు, శాసనపూర్వకముగ కంట్రోలును సాధ్యమైనంతవరకు తగ్గించుటయు ప్రభుత్వవిధానమై యున్నది. మొత్తము మీద ఈ పద్ధతి చాలావరకు జయప్రదమైనదని చెప్పవచ్చును. పత్రికలను కంట్రోలుచేయు విషయమున అవసరమైనప్పుడు రాష్ట్రీయ ప్రభుత్వములకు సలహాచ్చు పద్ధతిని కేంద్ర ప్రభుత్వమువారవలంబించుచున్నారు. అంతియే. స్థానిక పరిస్థితులను విచారించి తగు నియమములు విధించు స్వాతంత్ర్యము రాష్ట్రీయ ప్రభుత్వములకు కలదు. స్థానిక ప్రెస్ అడ్వయిజరీ కమిటీలతో సలాహాంచి రాష్ట్రీయ ప్రభుత్వములు చర్య గైకొను అవకాశము కలదు. రాష్ట్రములకు సంబంధించిన విషయములలో కేంద్ర ప్రభుత్వము జోక్యము కలిగించుకొనవలెనని కుంజ్రూగారు కోరుచున్నట్లున్నది ఈ కోర్కె విషయమై రాష్ట్రీయ ప్రభుత్వముల అభిప్రాయ మేమో తెలియదు. కాని నూ భావమును మాత్రము రాష్ట్రీయ ప్రభుత్వములకు తెలిసియే యున్నవి. శాసనపూర్వకముగ కంట్రోలు యెంత తక్కువగా నున్న అంత మంచిదని మా యుద్దేశ్యము.

తీర్మానము నిరాకరింపబడెను.

లీరోస్ దీవిలో బ్రిటిషు అపజయం

పార్లమెంటులో ఆట్లీగారి సమాధానం

వెస్టుమినిస్టరు, నవంబరు 24:—

కామన్సు సభలో నేడు రాజుగారు ఉపన్యసించిన అనంతరం డిప్యూటీ ప్రధానమంత్రి యగు ఆట్లీగారు సభలో యీక్రింది విషయాలు చెప్పారు:—

అట్లాంటికు సముద్రంలో శత్రుజలాంతర్గాములను ఎక్కువగా నే ధ్వంసం చేస్తున్నాము.

మధ్యధరా సముద్రంలోని డొడెకనీసు దీవులలోచేరిన లీరోస్‌దీవిని బ్రిటిషుసేనల ఖాళీచేసినాయి. ఆదీవి యుద్ధతంత్రానికి అయుపుపట్టువంటిదే. ఆ విషయం చేసి కాదనను. కొన్ని నిజసందర్భపరిస్థితులను గమనించాలి. రోడ్సుదీవిలో 9 వేల జర్మనులున్నారు. 40 వేలమంది ఇటాలియనులున్నారు. ఇటాలియనులు అనటి జర్మనులమీద తిరుగుబాటుచేయవలసినదిగా హెచ్చరించి ప్రబోధించినా, అట్టిపనివారు చెయ్యలేదు. అందువల్ల కోస్ దీవిమీదకు, లీరోస్ దీవిమీదకు బ్రిటిషువారు వెళ్లి ఆక్రమించారు. అందువల్ల జర్మనులమనబలాన్ని ఆదీవిమీద కాకర్షించాము. ఇటలీలోనికి జర్మనులను పంపుటకు ప్రత్యేకించిన ప్రశస్త విమానాలు ఈ దీవులమీదకు వారు పంపించారు. ఆవిమానాలు సార్డీనియామీదకు కార్సికామీదకు రాకుండా అటువైపుకు పోయినాయి. కొన్ని జర్మను విమానాలు రష్యా యుద్ధరంగానికంపించికూడా అక్కడికి వచ్చాయి. కోస్ దీవిలో యున్న 4,000 ఇటాలియను సైనికులు మన పక్షంవహించి మనకు తోడ్పడలేదు. ఏమైనప్పటికీ, జర్మను విమానాలు అక్కడ చాలా నష్టమైనాయి.

ఇటలీలో జరుగుచున్నయుద్ధానికి కొంతమేలు కలిగింది. లీరోస్‌దీవిలో బ్రిటిషువారు తమ స్థావరములను మరికొంత బలపరచుకొన్నట్లయితే, అపజయం కలిగేదికాదు. లీరోసులో 4 వేల బ్రిటిషు సైనికులు, 6 వేల ఇటాలియనులు ఏకముఖంగా యుద్ధం చేసారు. మన మిత్రవిమానాలు అక్కడకు రావలెనంటే 300 మైళ్లు దూరంనుంచి రావలసి వచ్చింది. అందువల్ల జర్మను విమానాలను బాగా ప్రతిఘటించలేక పోయినాయి. లీరోసు యుద్ధంలో 4,000 మంది జర్మనులే నష్టమైనారు. నీటిలో మునిగి మరణించారు. చివరకు బ్రిటిషుసేనలు గ్రీసుసేనలు అచటి ఇండి తొలగిపోయినాయి. కొంత ఇటాలియనుసైన్యం కూడా తప్పించుకొని రాగలిగింది.

భారతదేశక్షామం

మిత్రరాజ్యాల పునర్నిర్మాణ సంఘం సహాయం చేయాలి

లండను, నవంబరు 24:—

కొన్నాళ్లనుండి బ్రిటిషు పత్రికలలో భారతదేశ క్షామానికి సంబంధించిన వార్తలు చాలా కొద్దిగా నుండెను. క్షామబాధ నివారణ కార్యాలు కొంతవరకు విశేషముగా జరుగుచున్నందుననూ బియ్యం ఎక్కువగా కొరుకుచున్నందుననూ క్షామపరిస్థితి నిలకడతో అభివృద్ధియగుచున్నట్లు యీ దినం డెయిలీ టెలిగ్రాఫు, టైమ్సు పత్రికలు ప్రకటించినవి. కాని నిజముగా పరిస్థితి యింకనూ మారలేదనియే వ్యవసాయ నిపుణులు యిక్కడ దెలుపుచున్నారు.

క్షామం మూలాన ప్రబలిన అంటు వ్యాధులు యితరదేశాలకు వ్యాపింపకుండా చేయుటకు క్షామబాధితుల బాగులు తీర్చుటకు అత్యవసరముగా మిత్రరాజ్యాల పునర్నిర్మాణ కమిటీ ఇండియాకు ఈ సమయమున సహాయం చేయుట ముఖ్యమని యిక్కడ అభిప్రాయమైయున్నది.

ఇండియాకుగాను బ్రిటనులో ప్రత్యేక ప్రార్థనలు

లండను, నవంబరు 24:—

ఇండియాకుగాను బ్రిటనులోని క్రైస్తవాలయములందు ప్రత్యేక ప్రార్థనలు ఆదివారం జరుగును. ఆనాడు ప్రజలు భారతక్షామనిధికి సహాయం పంపవచ్చునని సూచింపబడెను.

లక్నో కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు సోదా

లక్నో, నవంబరు 25:—

స్థానిక పోలీసులు నిన్న లక్నోలో గల కమ్యూనిస్టుపార్టీ కార్యాలయమును సోదాచేసి పార్టీ కార్యదర్శిని అరెస్టుచేశారు. "ఐక్యతా విజ్ఞప్తి" అను ప్రకటన హిందీ ఉర్దూ ప్రతులు, లోక యుద్ధం అనే ప్రకటన ప్రతులు పోలీసులు తీసుకొని పోయారు. పార్టీ కార్యదర్శి తరువాత పూచీకత్తుపై వెయిలు మీద వదలబడెను.

విదేశసారాయి ధర కంట్రోలు

న్యూఢిల్లీ, నవంబరు 24:—

విదేశసారాయి ధరను ప్రభుత్వంవారు కంట్రోలుచేయ నెంచియున్నారు. సారాయం ధర ఒక బుడ్డి రూ 17-8-0 కు మించకూడదనియు, వర్తకులు విదేశ సారాయిని పై ధరకుమించి అమ్మితే వారి లైసెన్సులు రద్దుచేయబడును.

ఖాజాక్సు కుటుంబాలకు శాశ్వతస్థావరం

భోపాలు సంస్థానంలో ఏర్పాటు

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 24—

128 ఖాజాక్సు కుటుంబాలవారు భోపాలు సంస్థానమున శాశ్వత స్థావరం ఏర్పరుచుకొనియుండుటకు మార్చబడిరి. ఆ కుటుంబాలలో 688 పురుషులు స్త్రీలు పిల్లలు కలరు. ఈ కొండజాతివారిలో కొందరు యీ మార్పునకు అంగీకరింపక కొండలకు పారిపోయిరి. ఇట్టి చర్యవల్ల యిపుడు ఖాజాక్సుమకాము ఎత్తివేయబడెను. భోపాలు ప్రభుత్వం యీ కుటుంబాలకు ఆశ్రయ మివ్వడానికి యీ డబ్బు ఏర్పాట్లను ప్రభుత్వం చేసియున్నది.

ఆకుటుంబాలకు నూతులు, యితర సౌకర్యాలు ఏర్పాట్లు చేసేందుకు భోపాలు ప్రభుత్వానికి 15 వేల రూ యివ్వబడును. ఖజాక్సు కుటుంబాలవారు గొర్రెలు మున్నగు జీవాలను కొనుటకు కుటుంబం ఒకటికి రూ 200, యిల్లు కట్టుకునేందుకు రూ 300, ఆప్పులుగాను అడ్వాన్సులుగాను యిస్తారు జీవపోషణకు ఒక సంవత్సరం వరకు ప్రతి పెద్దవానికి నెలకు రూ 15 పిల్లలకు రూ 8 అలవెన్సు క్రింద యిస్తారు. ప్రభుత్వ మిచ్చే అప్పులకు వడ్డీ వసూలు చేయబడును.

శ్రీ జయప్రకాశ నారాయణ్

లాహోరు, నవంబరు 23:—

శ్రీ జైప్రకాశనారాయణ్ గారిని నవంబరు 1-వ తేదీనుండి దేశరక్షణ నిబంధనల క్రింద కాకుండా 1818 బెంగాలు రెగ్యులేషను క్రింద నిర్బంధమునకు మార్చినట్లు వార్తాప్రయవాదికి అడ్వకేటు జనరలుగారు తెలియజేసిరి.

శ్రీ జయప్రకాశ నారాయణగారి తరపున హైకోర్టులో దాఖలుచేయబడ్డ హెబియస్ కార్పస్ దరఖాస్తు విచారణ డిశంబరు 15 తేదీకి వాయిదా వేయబడియున్నది. ఆ నాడు బొంబాయి న్యాయవాదులు శ్రీ కే. యం. మున్షి, పర్దివాలాగార్లు హాజరై వాదింతురు.

శ్రీ జే. పి. నారాయణగారిని పంజాబు ప్రభుత్వం నవంబరు 11 వ తేదీనుండి 1818 రెగ్యులేషనుక్రింద నిర్బంధమునకు గురియైయున్న కారణమున హైకోర్టులో వారి తరపున దాఖలు అయిన హెబియస్ కార్పస్ దరఖాస్తు త్రోసివేయాలని పంజాబు అడ్వకేటుజనరలు పలీమోగారు హైకోర్టులో యీ దినం ఒక దరఖాస్తు దాఖలు చేసిరి.

అఖిలభారతహిందూమహాసభ అధ్యక్షత

అమృతసరు, నవంబరు 24:—

రాబోవు డిశంబరులో యిక్కడ జరిగే అఖిలభారత హిందూమహాసభ రజతోత్సవ సమావేశ అధ్యక్షుపదవికి శ్రీ వి. డి. సవర్కరుగారిపేరును ఎక్కువరాష్ట్రాలు సూచించినట్లు తెలుస్తున్నదని హిందూమహాసభ కార్యాలయం నుండి సమాచారం తెలిసెను. బొంబాయి గవర్నరు శ్రీ సవర్కరుగారి పేరును మాత్రం సూచించెను. కాని బెంగాలు శ్రీ సవర్కరు, డా॥ శ్యామప్రసాదు ముఖర్జీ ఉభయులపేర్లు రిఫార్సుజేసెను. ఇప్పటికే వచ్చిన ఓట్లన్నీ పరిశీలిస్తే శ్రీ సవర్కరుగారే మళ్లీ ఎన్నికలో బడెదరని దోచుచున్నది.

శ్రీ ముంజేకర్‌గారి విడుదల

లాహోరు, నవంబరు 24:—

1942 ఆగస్టునెల నుండి డా॥ గోపీచంద్ భార్గవాగారితోపాటు డిటెన్యూగా నిర్బంధమునున్న ఆతని అంతరంగ కార్యదర్శి శ్రీ ముంజేకర్‌గారిని విడుదల చేయుటకు పంజాబు ప్రభుత్వం ఉత్తరవుచేసెను.

వారపత్రిక సంపాదకు లిరువురిఅరెస్టు

నవాబ్‌షా, నవంబరు 24:—

సింధు సమాచార్, హిందూ సమాచార్ అను స్థానిక వారపత్రికల సంపాదకులు కాగితం కంట్రోలు ఉత్తరువు అతిక్రమించినందనే నేరమునకు అరెస్టుచేయబడిరి. తమ పత్రికలకు వాడవలసిన కాగితమును మునిసిపలు కరపత్రాలు అచ్చువేయుటానికి ఉపయోగించుటయేవారు చేసిన నేరము. వారిని బెయిలు మీద వదిలియున్నారు.

డెస్మాండ్ యంగ్‌గారు ఉత్తర ఇటలీనుండి తప్పించుకొన్నారు

న్యూఢిల్లీ, నవంబరు 24:—

భారతీయసేన వెంట అజ్ఞాతరుగానుండి లే॥ కర్నల్ డెస్మాండ్ యంగ్ గారు ఉత్తర ఇటలీలో ఒక యుద్ధఖైదీ శిబిరమునుండి తప్పించుకొని సురక్షితంగా స్విజర్లాండు చేరి అక్కడనుండి భారతదేశంలో గలవారి మిత్రులకు సమాచారం తెలిపిరని పబ్లికు రిలేషన్సు డైరెక్టరు దెలుపుచున్నాడు. ఆతడు 1942 జూనులో ఆఫ్రికాయందు యుద్ధఖైదీ అయ్యెను. ఇండియాలో ఆతడు పయనీరు సంపాదకుడుగా నుండెను.

విశాఖజిల్లాలో తుపాను బీభత్సము

ప్రభుత్వం, జమీందారులు వెంటనే సహాయంచేయాలి

రాజాం, నవంబరు 22:—

విశాఖపట్నంజిల్లా రైతుసంఘ పుపాధ్యక్షులు శ్రీ పి. పుండరీకాక్షాచారిగారిట్లు ప్రకటించుచున్నారు:—

ఈజిల్లాలో చాల ప్రదేశములలో ఆవిని వర్షములు లేక పరిపుష్టాలు కాలేదు. పుష్టాలైనచోట్లనైననూ సకాలంలో వర్షములు లేక పైరు లెండిపోయినవి. ఇక కొద్దిపాటి గానున్న పొలాలొండ, చీపురుపల్లి, బొబ్బిలి, గాలూరు, శ్రీకాకుళం, నరసన్నపేటతాలూకాలలో యీమధ్య వచ్చిన తుపాను బీభత్సమువలన పైరులు చాలవరకూ నాశనమైనవి. వరుసకు పూర్తిగా నష్టం సంభవించినది. వరిచెన్ను దూసుకుని, చేలు వంగి విరిగిపోవుటవలన వరిసస్యములుకూడ పాడైనవి. పండిన వేరుశనగకుప్పలు చాల ప్రదేశములలో వాయుదేవుని ప్రభావమున మట్టిపాలైనవి. వున్న వేరుశనగకైననూ తగినధర లేక, కొనువారే లేక పండినచోటనే మూలుగుచున్నది. మామిడివగైరాలోబలు నేలమట్టమైనవి. పులస, జొన్నసస్యములు (మెట్టుభూములపై రెండవపంట) మచ్చుకైననూ కనపడుటలేదు. అచ్చటచ్చట నీటివసతులు, కనరులుకూడ నష్టపడ్డవి. పెంకుటిండ్లకు భవనములకే దెబ్బతగిలిన యిక రైతు కూలి జనుల పూరియిండ్లకు కలిగిననష్ట మింతింత కాదు. కొన్ని ప్రదేశములలో యిండ్లు నూటట్టమైనవి. చాలవరకు పశుసంపద కూడా నష్టపడ్డది.

క్షామబాధ

దీనికితోడు క్షామదేవత తాండవించుచున్నది. బియ్యం 15 రు రెండు శేరులైననూ లభించుటలేదు. (తుపాను మొదటి దినమున 1 శేరుకూడా అమ్మలేదు.) చోడి, గంటివరగైరా యితరదినుసులు 1 రూపాయకి రెండు కుంచములైననూ దొరకుటలేదు. గాడవాలోని పుష్పకొటారులు పాడగుటచే జీవితమునకు ముఖ్యావసరమైన పుష్ప శేరు 0-4-0 లు వరకు పెరిగినది. చాలినంతగా కొరకుటకూడా లేదు.

యిట్టిస్థితిలో యీ జిల్లాలో తుపాను పాంతంలోని బీదప్రజలు తినతిండి కట్టగుడ్డకొరకు అల్లలాడుచున్నారు. కొందరకు బట్టలేక చెట్లక్రింద నివసించవలసిన పరిస్థితి కూడా యేర్పడినది. గోరుచుట్టుపై రోకటిపోటన్నట్లు శీతకాలంకూడ ప్రారంభమైనది.

శిస్తువసూళ్లు ఆపవలెను

కాబట్టి ఈక్షామపరిస్థితులు కొంతవరకూ తగ్గుటకు ప్రభుత్వం, జమీందారులు శిస్తువసూళ్లు ఆపుదల చేయాలి. తగినంత శిస్తు రెమిషను యివ్వాలి. చేనుగ్గములపైని, గానుగులపైని, కుమ్మరివాళ్లపైని విధించిన పన్నులవంటివి, అనగా బీదప్రజలపైనున్న పన్నులు యీసంవత్సరం పూర్తిగా రద్దుచేయాలి. ఈజిల్లాలో అన్నిచోట్లా ముఖ్యంగా తుపానుప్రాంతంలో క్షామనివారక పనులు ప్రభుత్వం జమీందార్లు ప్రారంభించాలి. నీటివసతులు, వనరులు మరమ్మత్తులు చేయించి బీదప్రజలకు కూలికల్పించాలి. ప్రతి 10 గ్రామములకు కనీసం ఒకటిచొప్పునైన ఈ ప్రభుత్వం నివారణకేంద్రాలు, సహాయకేంద్రాలు స్థాపించి తిండిగింజలు సరసమైన ధరలకు లభింపజేయాలి. రైతులకు తక్కావీ ఋణము లిచ్చి తోడ్పడాలి. రైతులు అధికపంటలు పండించుటకు స్వల్పధరలకు విత్తనములు దొరికేటట్టు చూడాలి. కొంతవరకు పుచితంగాకూడ యివ్వాలి. పెద్దపెద్ద యినాందార్లు రైతులకుకూడ తమ విద్యుక్త ధర్మమును పాటించాలి. అధికలాభాలకు ఆశపడక పరకుల దాచుకొనక వర్తకులు బీదజనములకు తోడ్పడాలి. ధనవంతులు సంస్థలు విరివిగా విరాళము లొసగి తుపాను బాధితులకు సహాయపడాలి.

###

తృప్తి, ప్రశాంతత



హాయిహార్చే ఒక కప్పు టీ త్రాగిన తరువాత—అనగా 'నరసూ' టీ అన్న మాట. టీ కాని, కాఫీ గాని మెచ్చుకో వలసివచ్చినప్పుడు 'నరసూ' అనేది గృహనామమై వెలసివున్నది.

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, సేలం. దక్షిణ ఇండియా

MNK-22.TG.

ప్రసిద్ధమైన హీరా టానిక్

వ్యర్థమైపోవు మీ ప్రాయమున్ను బలమున్ను పెరుగుటకు ఈ ఔషధం అమూల్యమైనమూలికలచే శాస్త్రోక్తముగ తయారుచేయబడినది

దీని సేవనచేత అతి శీఘ్రముగ నరముల దౌర్బల్యము గుణమగును. అట్లు ఒక్కవారములోగ అభివృద్ధి తెలియక యుండిన యెడల ఔషధమును వాపస్ చేసి పూర్తి డబ్బు తీసికొనవచ్చును.

మూత్రములో చక్కెర యుండుట, పురుషత్వము లేక యుండుట, వీర్యహీనము, స్వప్నస్కలనము మరియు అనేకవిధములైన మూత్రకోశమునకు సంబంధమైనరోగములు, ఆయాసము, ఆకలి లేక యుండుట, కడుపునొప్పి, మలబంధనము, ఇన్‌ఫ్లుయెంజ, మరియు ఋతుసంబంధమైన తప్పు, ఇదియా గాక మూత్రము సరిగా పోకయుండుట, ముట్టుదోషము, సరియైన కాలములలో గాక యుండుట, నడుమునొప్పి, బహిష్టు హెచ్చుతక్కువగుట, మరియు ముట్టు సంబంధమైన ఇతర కాయిలా, ప్రసవకాలములలో తొందరలు, వీటికి ఈ ఔషధముతో పూర్తి గుణము కనుపించును.

మలేరియా జ్వరము, న్యుమోనియా, టైఫాయిడ్ మరియు పేహాజ్యములలో వచ్చు నరముల బలహీనమునకు ఇది ఉత్తమమైన ఔషధము.

ఏమియు రోగము లేక యుండెడి వారలకు సహితము ఈ ఔషధము ఒక్కొక్క సెల విడిచి సేవించినచో వీర్యము వృద్ధిజెందును.

40 మాత్రలు "హీరాటానిక్" సీసా 1-కి రు. 3-4-0

పోస్టుఖర్చు రు. 0-10-0 (మూడు బుడ్లు ఒకేసారి ఆర్డరుచేసినచో పోస్టేజి లేదు.)

గంభీర్ కెమికల్ & ఫార్మాస్యూటికల్ వర్క్స్, బెంగుళూరు సిటి.

బందరు మునిసిపల్ ఛైర్మెను

శ్రీ రమణయ్యనాయుడుగారు ఎన్నుకోబడిరి

(మా విలేఖరులవద్దనుండి)

బందరు, నవంబరు 23:—

బందరు మునిసిపలుకౌన్సిలుకు ఛైర్‌మన్ ఎన్నిక జరుపుటకు కౌన్సిలుసభ నిన్నటి ఉదయము జరిగెను. సభకు వైసుఛైర్‌మన్ శ్రీ వి. యం. భీమరాజుగారు అధ్యక్షత వహించిరి.

ప్రథమమున రావుబహద్దూరు పిల్లారిశెట్టి జానకిరామయ్యనాయుడుగారు జరుగనున్న మీటింగు సక్రమమైనదికాదని ఆక్షేపించుచు ఈ క్రిందివిధమున తనవాదమును సమర్థించిరి: ఛైర్‌మన్ చనిపోయిన చాలాకాలమువరకు ఛైర్‌మన్ ఎన్నిక జరుపకపోవడముచేత ప్రభుత్వమువారు ఛైర్‌మన్ ఎన్నిక జరుపవలెనని ఆజ్ఞలు పంపిరి. కాని 29-10-43 నేదీన అందునిమిత్తమై ఏర్పడిన మీటింగులో ఛైర్‌మెన్‌ను ఎన్నుకొనక మీటింగువాయిదా వేయబడెను. అందుచే కౌన్సిలు తనకున్న హక్కులను దుర్వినియోగపర్చుట తటస్థించినది. ఆనాటి సభలో ఒక కౌన్సిలరు ప్రతిపాదించిన పాయింటు ఆఫ్ ఆర్డరును త్రోసివేయగా ప్రభుత్వమునకు అందుమీదపంపిన మినిటు ఆఫ్ డిసెంటు పరిష్కారమ కాలేదుగాన ఆ డిసెంటుపై ప్రభుత్వమువారు తీర్పునిచ్చి తిరిగి ప్రభుత్వము ఛైర్‌మెన్ ఎన్నిక జరుపవలెనని ఉత్తర్వులు పంపువరకు ఛైర్‌మెన్ ఎన్నిక జరుపుటకై సభ చేయుటకు కౌన్సిలువారికి అర్హతలేదు.

దీనిని శ్రీ సి. అప్పారావునాయుడుగారు ఆక్షేపణచేయగా ఛైర్‌మెనుగారు ఆక్షేపను త్రోసివేసి సభవారు ఛైర్‌మెన్‌ను ఎన్నుకొనవచ్చునని నిర్ణయమొసగిరి. ఈ చర్యకు అసమ్మతి తెలుపుచు శ్రీయుతులు జానకిరామయ్యనాయుడుగారు పి. వి. నారాయణగారు కౌన్సిలు హాలునుండి వెడలిపోయిరి.

తదనంతరము శ్రీ సి. అప్పారావునాయుడుగారు ఛైర్‌మెనుగ శ్రీ కె. వి. రమణయ్యనాయుడుగారిని ప్రపోజుచేయగా శ్రీ కె. నరసింహారావునాయుడుగారు బలపర్చిరి. పోటీకి మరెవరు లేనందున శ్రీ రమణయ్యనాయుడుగారు ఛైర్‌మెనుగా ఎన్నుకొనబడిరని వైస్ ఛైర్‌మెనుగారు ప్రకటించిరి.

వేలూరులో ఆదిశేష అవతారము!

తిరుపతి, నవంబరు 22:—

వేలూరు సుబ్బరాయ మొదలివీధిలోనుండు కొళందవీధి మొదలియార్ వడ్లమిషన్ కోటలో పెరుగుచున్న గుమ్మడితీగలో బంగారమైన పువ్వు పుట్టినది. ఆ పువ్వు చెవల్పు ½ అంగుళము. కాడకొనలోనున్న ఈ పువ్వు 5 తలల నాగుపాము పడగవలె తోడుచున్నట్లు కనబడినది. ఆ పువ్వు మొక్కకాడ కుడిప్రక్క తిరిగియుండెను. ఆదిశేషుడే అట్లు అవతరించినట్లున్నదనివల్ల ప్రజలకు మంచి కలుగును అని మొక్కలోస్వాము చెప్పెను. ఆ పువ్వునకు కుంకుమము పూసి పురజనులు భక్తితో పూజించుచున్నారు. జనులు తండోపతండములుగా వచ్చి చూచుచున్నారు.

గుంటూరు కృష్ణాశ్రమం: రాయలసీమ హరిజన విద్యార్థులకు అవకాశము

గుంటూరు, నవంబరు 22:—

గుంటూరులోని శ్రీకృష్ణాశ్రమ హరిజన పారిశ్రామిక పాఠశాల కార్యదర్శి ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

యీ ఆశ్రమము 1936 సంవత్సరమునుండియు పారిశ్రామిక పాఠశాలగా నడుపబడుచున్నది. ప్రస్తుతము ఇందు సిమెంటు కాంక్రీటుశాఖ, వడ్రంగంశాఖ, చేతికాగితములు తయారుచేయుశాఖ, లోహములు కరిగి పోతపోయు శాఖలు పెట్టబడి హరిజన విద్యార్థులకు పనులు నేర్పబడుచున్నవి. సాధారణ విద్యయు బోధింపబడుచున్నది. భోజనాదులతులు ఉచితముగా నివ్వబడును. రాయలసీమలోని హరిజన విద్యార్థులను 12 మందిని చేర్చుకొనుటకు ప్రస్తుతం అవకాశ మివ్వగలశాఖాధికారులు తీర్మానించిరి. కాబట్టి 4 వ తరగతి చదివినట్టియు 14 నుండి 18 సంవత్సరముల వయస్సులోనున్న విద్యార్థులు దరఖాస్తులు పంపుకొనుచో, చేర్చుకొనబడుదురు.

నంద్యాలలో వేరుశనగపిండికి విపరీతపు ధర

నంద్యాల, నవంబరు 19 —

మాగాణిపైరుకు ఎరువుగను, పశువులకు ఆహారముగను ఉపయోగింపబడు వేరుశనగచెక్క (పిండి) ధర ఈ ప్రాంతములో విపరీతముగా పెరిగియుండుటచే, మాగాణి రైతులును, యితరులును మిక్కిలి యిబ్బంది పడుచున్నారు: 1940 సంవత్సరమున ఖండికి 1 కి దాదాపు రు 5/- ధర గల్గిన వేరుశనగ చెక్క ప్రస్తుతమున దాదాపు ఖండికు (20 మణుగుల) 32 రూపాయలు విక్రయింపబడుచున్నది. ఇతర జిల్లాలలో వేరుశనగ చెక్క ధర కంట్రోలు చేయబడి ఖండి 1 కి దాదాపు 15 రూపాయలు మొదలు 20 రూపాయలవరకు రైతులకు విక్రయింపబడుచున్నది.

బెజవాడ పత్రికా విలేఖరుల సంఘం

బ్రెల్వీగారికి అభినందనాలు

(మా విలేఖరుల వద్దనుండి)

బెజవాడ, నవంబరు 24:—

నేటిదినం ఉదయం బెజవాడ పత్రికా విలేఖరుల సంఘంవారు సంఘపు పూర్వాధ్యక్షులు శ్రీ కె. గోపాలరావుగారి అధ్యక్షతన సమావేశమై అఖిల భారత పత్రికాసంపాదకుల మహాసభకు అధ్యక్షులుగ ఏకగ్రీవంగ ఎన్నుకోబడిన యస్. ఎ. బ్రెల్వీగారిని అభినందించుచు కడచిన సంవత్సరము అధ్యక్షులుగ నుండి పత్రికా ప్రపంచమునకు అమూల్యమగు సేవచేసిన శ్రీ కె. శ్రీనివాసరావుగారికి కృతజ్ఞత తెలుపుచు ఒక తీర్మానం గావించిరి.

ఆంధ్రదేశ ఇన్సూరెన్సు ఏజెంటుల మహాసభ

బెజవాడ, నవంబరు 20:—

పై మహాసభ 9 వ వార్షిక సమావేశ బెజవాడలో డిసంబరు 4 వ తేది మధ్యాహ్నం గవర్నరుపేటలోని దివ్యజ్ఞానసమాజపులాడ్జిలో ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ సెక్రటరి శ్రీ డి. సి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతలను జరుగును. డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారు సభను ప్రారంభించెదరని సన్మాన సంఘాధ్యక్షులు గంగరాజు మల్లికార్జునరావుగారు వ్రాయుచున్నారు.

హొనవేట చక్కెరఫ్యాక్టరీలో మరల పనిప్రారంభం

హొనవేట, నవంబరు 21:—

ఇచ్చటి చక్కెరఫ్యాక్టరీపని ఈ నెల 15 వ తేదీనాటినుండి ప్రారంభించబడినది. నెరుకుధర టన్ 1 కి 18 రూపాయలు నిర్ణయించబడినది. పంటలో 60% ఫ్యాక్టరీవారికి యిచ్చులాగునను 40% బెల్లముగా తయారుచేసికొనులాగునను ప్రభుత్వమువారు ఏర్పాటు గావించియున్నారు. బెల్లపు గానుగచేసికొనుటకుగాను స్థానిక సబ్ కలెక్టరుగారినుండి లైసెన్సును ముందుగ పొందవలసియున్నది. ఇంతవరకు ఎవరున్ను గానుగులు వేయలేదు.

ఈ ప్రాంత్యమున యీ తూరి మంచిపంటలు పండినవి. ఇదివరలో రూపాయకు 3 శేర్లు దొరకని జొన్నలు, సజ్జలు రూపాయకు 10 శేర్లవంతున విరివిగా లభించుచున్నవి. గ్రామోద్యోగము తమతమ గ్రామములయందున పండిన ధాన్యముతెక్కలను తయారుచేసి తాలూకా ఆఫీసునకు పంపుచున్నారు.

గణవవంరలో కలరా

తాడేపల్లి గూడెం, నవంబరు 19:—

నవంబరునూ సములో ఇంతవరకుయీ గ్రామములో సుమారు 19 నురికి కలరావ్యాధి తగిలి అందు 14 మంది మరణించిరి. యింకా రోజుకు ఒకరు ఇద్దరికి తగులుచున్నది. యిచ్చటికి సమీపములో వున్న మందలపర్రు గ్రామములో కూడ కలరా వున్నది. ఆరోగ్యశాఖవారు తగు చికిత్స చేయుచున్నారు.

శ్రీ॥ ఈమని వీరబ్రహ్మాచార్యులుగారు

తెనాలి, నవంబరు 22:—

తెనాలివాస్తవ్యులును, సుప్రసిద్ధనటులగు ఈమని వీరబ్రహ్మాచార్యులుగారు నిన్నటి రోజున తెనాలిలో వారి స్వగృహమున మరణించిరి.

ఎక్కువ ధరకు కాగితం అమ్మినందుకు శిక్ష

తెనాలి, నవంబరు 22:—

తెనాలివాస్తవ్యులు దేవతి శేషయ్యగారువారికి అధికధరలకు తెల్లకాగితమమ్మినందులకు 200 రూ జరిమానా, 2 మాసముల శిక్ష విధింపబడెను. కొనిపాకుల రామయ్యగారు చిల్లర దాచినందులకు 200 రూ జరిమానాయును, జి. ఆంజనేయులు, షేక్ మస్తాన్‌సాహెబు అను వారికి పట్రమునకు చిల్లర ఇచ్చినందులకు 100 రూ జరిమానాయును విధించుచు నిన్నటిరోజున స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగారు తెనాలి మునసబు లో తీర్పునిచ్చిరి. దేవతి శేషయ్యగారు మాత్రం నిన్నటిరోజున జామీనుపై విడుదల జరుపబడిరి.

దేవాలయం గోడ పడుటవల్ల మరణాలు

తాడిపత్రి, నవంబరు 23:—

నిన్నటిదినం మధ్యాహ్నం శ్రీరామలింగేశ్వరస్వామివారి ఆలయములో ద్వారము వద్దనున్న పరమటిభాగము పడి 8 మందికి గాయములు తగిలి అందులో ఇద్దరు మరణించిరి. యిద్దరిస్థితి అపాయకరముగనున్నది. మరి యిద్దరికి కాళ్లుచేతులు కత్తిరించి వేయవలసినస్థితిలో నున్నట్లు తెలియుచున్నది. నిన్నటి దినం కార్తిక సోమవారము గాన దేవుని సేవకై పోయి అచటనే వంట చేసుకొనుచుండగా ఈ ప్రమాదము కలిగినది. ఈ సమాచారము తెలిసినతోడనే సబు మేజస్ట్రేటుగారు పోలీసువారు మ్యునిసిపల్ మిషనరుగారు ఆ స్థలమునకుపోయి తగిన సహాయము చేసిరి.



వారుణ పరుసవేది

పరిమిత సంఖ్యగల యక్షరముల భిన్న సంయోగముచే శబ్దవైచిత్ర్య మేర్పడి, తన్మూలమున శత సహస్ర సంఖ్యాకమైన పదజాలము పుట్టుచున్నది. ఒక శబ్దమందలి యొక్క యక్షరము యొక్క మార్పువలన భావమంతయు మారిపోవుచున్నది. ప్రకృతిలోనున్న తొంబది రెండు మూలధాతువుల భిన్నసంయోగము వలన నిట్టి వైచిత్ర్యమే, ఇంతకంటెను మహత్తరముగ జరుగుచున్నది.

ఆత్యద్భుతి రహస్యములను ప్రకృతి గుప్తముగా తన గర్భమున దాచుకొన్నది, కాని మానవుడా రహస్యములను భేదింప నేర్చినాడు. మానవుని యుపయోగార్థ మంతులేనిపదార్థములను సిద్ధము చేసి రసాయన వేత్త ప్రపంచమునకర్పించగలడు. మన కత్యవసరమైన పలు రసాయనికములు మన దేశమును చుట్టియున్న సముద్రమునుండి సంగ్రహించ నగును. ఇవే పరిశ్రమకు శ్రీజతుల్యమైన లవణములు. భారతీయపరిశ్రమ గడచిన తరము నందు ఉప్పు లేక కొనసాగుట యెంత యసాధ్యమై యుండెనో, నేడది రసాయనికములు లేక కొనసాగుట యంత యసాధ్యము.

ఇంతకుపూర్వ మనేక సహస్ర యోజనముల నుండి యీ రసాయనికములు భారతదేశమునకే సముద్రముపై కొనితేబడెనో, ఆ సముద్రము నుండియే యవి సిద్ధము చేయబడుచున్నవి. కాథియవాడ తీరమున నొకప్పు డీసుకమయమై యుండిన మిఠాపూరు నేడు భారతీయ పైద్రిక సంపదకు సముద్రమందలి సంపదనుచేర్చి, భూమిని సారవంతముచేసి, భారతీయుల యాహార, గృహ, వస్త్ర సౌకర్యములకుగాను అనంతమైనసేవ చేయుచున్నది.

ఇట్లు టాటావారు భారతీయ పారిశ్రామికాభివృద్ధికి గాను మరియొక సోపానము నిర్మించియున్నారు.

బహుళమైన టాటావారి పెట్టుబడులనుండి క్రిందిశాఖలు గలవు:

ఐరన్ అండ్ స్టీల్ . నేత . హైడ్రో ఎలెక్ట్రిక్ పవర్ . రసాయనికములు . భీమా . ఎయిర్ ట్రాన్స్‌పోర్టేషన్ . సబ్బులు, గ్లిసరీను . పారిశ్రామిక పెట్టుబడులు . హోటళ్లు . సిమెంటు . ఇంజినీరింగు . శాస్త్రపరిశోధన.

టాటా సన్స్, లిమిటెడ్

TSL. 4240

మదరాసు రేడియో

(26-11-1943 శుక్రవారం)

(వి. యు. యం. 211 మీ) ఉ. 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 కోటా పైడయ్య (క్లారియనెట్)

మ. 1-0 స్త్రీలకై తెలుగులో ప్రసారం 1-40 రికార్డులు. 2-10 కోటా పైడయ్య (క్లారియనెట్) 2-30 హైస్కూళ్లకై ఆంగ్లమున ప్రసారం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. 5-0 రికార్డులు. 5-30 బి. రాజం (వీణ) 6-15 రికార్డులు. 6-45 జంత్రసమ్మేళనం. 7-0 తమిళమున ప్రసంగం. 7-10 టి. వి. సుబ్బుతాయి. 8-0 బి. రాజం (వీణ) 8-30 వార్తాపీఠికలు లేదా సంగీతం. 8-45 తమిళనాటకం. 9-45 ప్రపంచ వ్యవహారాలపై బి. బి. సి. ప్రసారం. 10-0 నుండి 10-30 సంగీతం.

(60.98; మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41.27 మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 3-30 మదరాసు 1 లో వలె 2-5 తెలుగులో వార్తలు.

(48.73 మీ.) సా. 4-30 నుండి 6-15; 6-30 నుండి 7-0 మదరాసు 1 లో వలె 7-0 టి. వి. సుబ్బుతాయి. 7-10 గ్రామీణులకై తెలుగులో ప్రసంగం. 7-45 నుండి 9-15 మదరాసు 1 లో వలె.

(60.98 మీ.) రా. 9-30 టి. వి. సుబ్బుతాయి. 10-0 నుండి 10-30 మదరాసు 1 లో వలె.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, నవంబరు 25:— 1-0 గం

సవరను 1-కి	(టోపు ధర)	53-3-0
సవరను 1-కి	(చిల్లర ధర)	53-5-0
పెట్లా బంగారు	(తులం)	77 8 0
గోల్డు మూసా	తు 1-కి	77-0-0
సీసు వెండి తులము 100-కి	(రేటు)	124 0 0
వెండి తులం	1 కి	1-4-0

ధాన్యపు ధరలు

మద్రాసు, నవంబరు 25:—

పంజాబు సెనగలు	215	32-0-9
,, శెనగపప్పు	215	37-0-9
కందులు	(205 పౌ)	30-0-9
ఉద్దులు	(225 పౌ)	31-0-9

మేహధ్వంసిని

శరీరము కృశించి మానవుని జీవచ్ఛవము జేయు భగందరములు, మేహవాయువు, మేహవ్రణము; మేహజ్వరము, కర్ణవ్యాధులు, కీళ్ల నొప్పులను "మేహధ్వంసిని" నివారించి, రక్తమును శుద్ధిపరచి నరములకు శక్తినిచ్చును. సేవించుటకు రుచికరము. పాచ్యగా పథ్యము లేదు. ఇతరత్ర మందులు అవసరము లేకుండ గనోరియా, మేహములకు అద్భుతముగా పనిచేయును.

పెద్దసీసా 1-కి	రు. 4-4-0
మీడియం ,,	2-6-0
చిన్నసీసా ,,	1-4-0

దిలస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, చిక్‌పేట్, బెంగుళూరు సిటి.

రక్త—దోషాంతక



రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, జీర్ణించిన మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది

6 ఔ॥ ప్యాకెట్టు	రూ.	1—4—0
16 ఔ॥ ,,	,,	3—0—0

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.

డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్

సుల్తాన్‌బజారు, హైదరాబాదు (దక్కన్).

బ్రాంచి: ముకరంజాహిరోడ్డు, వరంగల్.

గుఱ్ఱం మార్కు అహ్మదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది

అహ్మదాంజనీ డిపో, బెంగుళూరు సిటి.

సాన్‌ఆంగిలో బ్రిటిష్ వశమైనది

ఆల్ఫెడీనాకూడా ఆక్రమింపబడెను

అల్జీర్స్, నవంబరు 24:—

కాప్సిగ్లియోనాకు 8 మైళ్లు పడమరగా ఉన్న సాన్‌ఆంగిలో అను పట్టణమును బ్రిటిషు అష్టమసైన్యం ఆక్రమించింది. ఇది కాంగ్రోనదికి అరమైలు దూరంలో ఉంది. ఈ పట్టణమును ఆక్రమించుటవల్ల బ్రిటిషు సైన్యం 8 మైళ్లు ముందుకు పోయినదని చెప్పవచ్చును. ఆల్ఫెడీనాను కూడా బ్రిటిషు సైన్యం ఆక్రమించింది. ఆల్ఫెడీనాను ఆక్రమించుటవల్ల బ్రిటిషు సైన్యం 8 మైళ్లుమాత్రమే ముందుకుపోయినట్లయ్యెను. ఆల్ఫెడీనాను జర్మనులు పూర్తిగా ధ్వంసంచేసి వెళ్లిపోయినారు.

కాసిల్ డిసాంగ్రోనుంచి నుల్మోనాకు ఉత్తరంగా పోయే రైలుమార్గంమీదను రస్తామీదను ఆల్ఫెడీనా ఉంది. బ్రిటిషు అష్టమ సైన్యం తాలూకు యుద్ధరంగానికీ, అమెరికను పంచమసైన్యం తాలూకు యుద్ధరంగానికీ ఇది కూడలి ప్రదేశంగా ఉంది.

అమెరికను పంచమసైన్యపు యుద్ధరంగంలో గస్తీసేనల చర్యలు తప్ప విశేషమేమియులేదు. వెనఫ్రోహోజన్లో ప్రాంతంలో జర్మనులు ఫిరంగులెక్కువగా కాలుస్తున్నారు.

అమెరికను ఆకాశగుర్ల విమానాలు టూలూనుమీదను బ్లేక్రియా ముఖ్యపట్టణమైన సోఫీయామీదను బాంబులు వేసెను.

తిరుపతి దేవస్థానం కమిషనరు చర్యలు

మునిసిపలు సంఘంలో చర్చ

తిరుపతి, నవంబరు 24:—

తిరుపతి దేవస్థానంలో మామూలుగ జరుగుచున్న ఉత్సవములను నిలిపి కొత్త కార్యక్రమములు జరుపుచున్న దేవస్థానం కమిషనరు గారి చర్యలకు అసంతృప్తిని రికార్డుచేయవలయుననియు, బ్రహ్మోత్సవ సమయంలో యాత్రికులకు జరిగిన అనాదరణగూర్చి విచారణపలుప ఒక సంఘము నేర్పరుపవలయునని ప్రభుత్వమువారిని కోరవలెనని రెండు తీర్మానము లుపపాదింప తిరుపతి మునిసిపలు సంఘ సభ్యులు టి. యస్. గోవిందస్వామి శెట్టిగారు మరికొందరు కౌన్సిలర్లు నోటీసులిచ్చిరి.

ఈ తీర్మానములపై చర్చ జరుప నిన్నటి దినం తిరుపతి పురపాలకసంఘం అవసర సమావేశం ఉపాధ్యక్షులు కె. హెచ్. అబ్దుల్ షకీదుసాహెబుగారి అధ్యక్షతను జరిగెను.

మునిసిపలుసంఘ సభ్యులలో ముప్పుగురు దేవస్థానం ఉద్యోగులు కంట్రాక్టరులుగ నున్నారనియు వీరు ఈ తీర్మానములపై జరుగుచర్చలో పాల్గొనకూడదని ఒకసభ్యుడు గావించిన ఆక్షేపణను అధ్యక్షుడు అంగీకరించెను.

ఈవిషయములు పురజనులకు సంబంధించినవని కావనియు, అందుచే మునిసిపలు కౌన్సిలులో చర్చ జరుపకూడదనియు మరియొక సభ్యుడు తెలిపిన ఆక్షేపణను అధ్యక్షుడు త్రోసివైచెను.

తీర్మానములపై చర్చసందర్భమున కొంతవాదోపవాదములు జరిగెను. ఇరువురుసభ్యులు సభనుండి లేచిపోయిరి. కోరంలేదని అధ్యక్షుడు సభను ముగించిరి.

తాకట్టు వ్యాపారానికి లైసెన్సు

మదరాసు ప్రభుత్వంవారి క్రొత్త చట్టం

మదరాసు, నవంబరు 25:—

తాకట్టు వడ్డీవ్యాపారం చేయువారందరికి లైసెన్సు ఉండాలని విధించుచు మదరాసు గవర్నరుగారు, తమకుగల ప్రత్యేక అధికారాన్ని అనుసరించి ఒక చట్టాన్ని గావించిరి. అది గవర్నరు జనరలుగారి అనుమతి పొందినది. వివరాలు మొన్న 23 తేదీ గజటులో ప్రకటించబడినవి.

ప్రభుత్వంవారు ఎపుడు యెచట అమలు జరుగునని ప్రకటింతురో ఆ ప్రాంతాలందు యిది అమలు జరుగును. అవసరం తీరినపుడు చట్టం ఆయాప్రాంతాలందు రద్దుచేయుటకు గూడ ప్రభుత్వంవారికి అధికారం గలదు.

చట్టం అమలుప్రాంతాలలో జరుపబడిన మూడు నెలలు గడచిన పిమ్మట ఎవ్వరును లైసెన్సులేనిది తాకట్టు వస్తువులపై వడ్డీ వ్యాపారం చేయరాదు. లైసెన్సువరతులు ప్రభుత్వంవారు నిర్ణయింతురు. రూ 25 లిచ్చి లైసెన్సును, వ్యాపార స్థలమును నిర్ణయించును. ఏటేట లైసెన్సు పునరుద్ధరించాలి. లైసెన్సుకి దరఖాస్తు పెట్టేవారు జిల్లాలలో రివెన్యూ డివిజనలు ఆఫీసరుకి, మదరాసులో కలెక్టరుకి పంపాలి. దరఖాస్తుదారుడు చెడ్డవాడైనయెడ, స్థలం దొంగ భీతిగలదనియు, దుష్టుల నాకర్షించుచోటనియు ఋజువయితేనే తప్ప లైసెన్సు నిరాకరింపబడగు. నిరాకరించినచో జిల్లా కలెక్టరుకి, మదరాసులోనివారు రివిన్యూబోర్డుకి అపీలు చేసుకోవచ్చు.

వ్యాపార స్థలమునందు పెద్దకుర్చీలతో లైసెన్సు దారుని పేరు "పాన్‌బ్రోకరు" అని బోర్డు తగిలించాలి. నిబంధనల ప్రకారం తాకట్టుటికెట్లు ఇవ్వాలి. ఖాతాదారులకు అవసరమగు సమాచారమంతా తెలుపుటకు వీలుగా నుండాలి.

వడ్డీ నియమాలు

రూ 25 లోపు ఋణాలకు 9 3/8 సాలీనా నూటికి సాదా వడ్డియు, రూ 25 పైబడు ఋణాలకు నూటికి 6¼ సాలుపరి సాదావడ్డికి మించి ఋణాలు వసూలు చేయరాదు. నిబంధనల ప్రకారం కొన్ని ఖర్చులు పుచ్చుకోవచ్చును. వీటిని మించి యింకేమి తీసుకోరాదు. తాకట్టు పుచ్చుకొన్న వస్తువులకు రసీదుగా టికెట్టు యిచ్చితీరవలెను. టికెట్టు ఎవరివద్దనుంచే వారికే వస్తువిచ్చి ఋణం అసలు వృద్ధులుగైకొని ఋణం పరిష్కరించుకోవచ్చును. టికెట్టు లేనిది వస్తువివ్వ నిరాకరింపవచ్చు. దానికి కొన్ని మినహాయింపులు గలవు. టికెట్టుపోయిన వారికి నష్టంలేకుండా తగు నియమాలు గలవు.

లెక్కలు దుకాణమున్న దేశభాషలో గాని, ఇంగ్లీషులోగాని వ్రాయాలి. ఆవిధానము ఉద్యోగసడిగినపుడు చూపాలి. ప్రతి తాకట్టు వడ్డీ ఏడాదిలోగా తీర్చివేయవచ్చును. ఉభయులు అంగీకరించినచో అంతకన్న యెక్కువకాల ముండవచ్చును. 7 రోజులు గడువు అదనంగా నుండును. రూ 10 లోపు తాకట్టు ఋణం నిర్ణీతకాలములో తీర్చకపోతే వ్యాపారస్తుని కావస్తువు స్వతమగును. రూ 10 లకు మించిన ఋణం యొక్క తాకట్టువస్తువు ఋణపరిష్కారం అయేవరకు తాకట్టుగ నుండవలసిందే. గడువు రోజులు దాటినపిదప వ్యాపారస్థుడు దాన్ని బహిరంగంగా వేలంవేసి విక్రయించుటో తానేకొనుటో చేయవచ్చును. మిగిలినడబ్బు ఋణస్తున కిచ్చేయాలి. దాని లెక్కల మూడేండ్లవరకుంచి ఋణస్తు డడిగినచో చూపాలి. ప్రమాదవశాన్న ఋణం పరిష్కారంకాకుండా తాకట్టువస్తువు నాశనమయితే వ్యాపారస్తుడు అచ్చుకోవాలి.

తప్పులెక్కలు రాసే వ్యాపారస్తునకు రూ 500 జరిమానా విధింపబడును. రెండోసారి తప్పుచేస్తే లైసెన్సు రద్దగును. ఇష్టేవ్యాపారస్తులుచేసే వివిధనేరాలకు శిక్షలు నిర్ణయింపబడినవి.

వస్తువులు తాకట్టు పెట్టువారు, తప్పు అడ్రసులిచ్చి, యితరుల వస్తువులు స్వంతంగాచెప్పి యిత్యాది నేరాలు చేసినచో 6 నెలలు శిక్ష రూ 100 వరకు జరిమానా పొందవర్హులగుదురు.

దొంగిలింపబడిన వస్తువులు పటియిచ్చుటకు వ్యాపారస్తులు పోలీసులకుతోడ్పడ కొన్ని అవకాశములు గలవు.

లైసెన్సులేకుండా వ్యాపారం సాగిస్తే రూ 50 జరిమానా; శిక్ష పడ్డాక కూడా వ్యాపారం సాగిస్తే దినానికి రూ 10 జరిమానా విధింపబడును.

చట్టం అమలుజరుగక ముందుచేసే ఋణాలు ప్రాత నియమాలననుసరించియే యుండును.

కొన్ని పట్నాలలో తాకట్టు ఋణం వ్యాపారస్తులు దొంగసొమ్ములను గైకొని, ఎవరిచ్చిరో చెప్పక, స్థానికంగా తెలియని భావలలో లెక్కలు రాస్తున్నందున, చిక్కుగానున్నందున యీ చట్టం చేయబడిందని ప్రభుత్వంవారు తెలుపుచున్నారు.

మదరాసు హైకోర్టు ఉత్తరువు ననుసరించి జెయిలునుండి విడుదలైన శ్రీ యస్. రామరత్నంగారు "భారతదేవి" సంపాదకులుగా ఆ కార్యాలయమును చేరిరి.

లెబనాన్‌లో శాంతి

(1-వ పేజి తరువాయి)

ప్రకారంగా నడుస్తున్నవి. సమ్మెముగిసింది. పట్నంలో మామూలుగానే జీవితంకనిపిస్తోంది.

లెబనాన్ పార్లమెంటు సమావేశం.

లెబనీస్ పార్లమెంటు ఇవాళ్లపొద్దుయం తరిగి సమావేశమైంది. వెనుకటిదఫా నవంబరు 11 వ తేదీన జరిగిన సభతరువాత ఇంతకరకూ ఎల్లాంటిసమావేశం జరగలేదు. ప్రేక్షకుల స్థానాలన్నీ క్రిక్కిరిసిపోయినవి. వీధులనిండా జనసమ్మర్దం హెచ్చుగ వుండటంవల్ల చాలమందిసభ్యులు సభాభవనానికి చేరలేకపోయారు. మంత్రులు వీధులవెంట పోతూవున్నపుడు జనం జయజయధ్వానాలు చేశారు.

ప్రధానిరయర్ ఎల్‌సోల్ సభలోమాట్లాడుతూ ప్రశాంతి పరిస్థితులు నెలకొనినవనీ, దేశశ్రేయస్సెంచి శాంతిశక్తులా కృషిచేస్తున్న ప్రభుత్వము యెడ పరిపూర్ణమైన విశ్వాసం కలిగియుండవలసిందిగ అర్థించాడు. ప్రెసిడెంటు ఖౌరీను కాట్రూవాది లెబనాన్ ప్రభుత్వాన్ని ఫ్రెంచి జాతీయవిమోచన సంఘం ఆమోదించినదన్నాడేకాని రాజ్యాంగంలో పార్లమెంటు గావించిన సవరణల నామోదించినట్లు చెప్పలేదు. ఛాటెగ్నూ ఇవాళ ఖౌరీని చూచాడు. హెలీలు చర్యలను ఖండిస్తూ క్రొత్త ఫ్రెంచి ప్రతినిధి మాట్లాడటం ముఖ్యంగా హర్షిస్తున్నారు. బీరూట్ కావల సన్నాహమైన సాయుధ సేనలు ఇండ్లకు చేరవలసినదిగ లెబనీస్ ప్రభుత్వం ఉత్తర్వులు చేసినట్లు జాఫారేసియో చెప్పింది. కొండలలో ప్రజలు మంటలు వేసుకొని సంతోషంగా పండుగ జేసుకుంటున్నారు. అల్లరులకాలమున ప్రధానిగ పనిచేసిన ఎడ్డీగతి ఏమైందో ఎవరికీ ఎరుకలేదు. అతను పరారయ్యాడనుకుంటున్నారు. ప్రధానికి, ప్రెసిడెంటుకు, మిత్రులకు, సభ్యులకు, కాట్రూకు ఈజిప్టుప్రధాని నహాస్‌పాషా అభినందనాలు పంపాడు.

కాట్రూకు నహాస్‌పాషా సందేశం

కాట్రూను అభినందిస్తూ నహాస్‌పాషా ఈవిధంగా సందేశాన్ని పంపాడు:—మీ దోక్కృంవల్ల లెబనాన్ రాజ్యాంగం పునఃప్రతిష్ఠితమాటం నాకు సంతోషాన్ని కూర్చింది. ఈవిధంగా దురభిప్రాయాలు అణగిపోయాయి. ఇక లెబనాన్‌లో పరిస్థితులు యథాప్రకారంగా నెలకొననీ, లెబనాన్ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని అనాభిస్తుందనీ, మీ వివేకంలో ఆప్రజకు నమ్మకం కలిగిందనీ ఆశిస్తున్నాను.

రాజుగారి ప్రసంగం

(1 వ పేజి తరువాయి)

అనుకూల పరిస్థితులు

దూరప్రాచ్యంలో శత్రువురోగమనం చాలావరకు నిరోధించబడినది. మీరుమిక్కిలి అక్కడ మిత్రమండలివారే ముందంజవేసి శత్రువుపై దాడి సాగించుచున్నారు. కనుక పెక్కు సంవత్సరములనుండియు దీర్ఘపోరాటం సాగించుచున్న మన మిత్రులగు వైనావారికి కొంతవరకు యుద్ధభారము తగ్గగలదని నమ్ముచున్నాను. ఆసియాఖండ నైరృతి ప్రాంతంలో క్రొత్త సేనాధిపతులను నియమించి యున్నాము. పసిఫిక్కు మహాసముద్ర పశ్చిమ ప్రాంతంలో కొన్ని దీవులలో శత్రువును పూర్తిగా తరిమివేసి ఆ దీవులకు స్వేచ్ఛస్వాతంత్ర్యం లభింపజేశాము.

రష్యాసేనలు చాలాధైర్యసాహసములతో పోరాడుతున్నాయి. వారి విజయపరంపరలు చూస్తే నాకు పరమానందముగా ఉంది. ఫ్రాన్సుదేశం తిరిగి స్వతంత్రదేశం కావాలని మేము కోరుతున్నాము.

భవిష్యత్కార్యక్రమం

భవిష్యత్కార్యక్రమమును ప్రస్తావిస్తు రాజుగారు యిలా చెప్పారు;—

యూరోపులో యుద్ధం ముగియగానే జపానుతో యుద్ధం సాగించడానికి కావలసిన ప్లానులన్నీ తయారుచేశాము. సంగ్రామం సమాప్తమైన తర్వాత స్థిరమైన శాంతి ఏర్పడుటకు ముందుగా చేయవలసిన తాత్కాలిక నడుమంతరపు ఏర్పాటులను కూడా నిర్ణయించియున్నాము. చెడిపోయిన ఫ్యాక్టరీలను తిరిగి నిర్మించాలి. పట్టణములను పునరుద్ధరించాలి. ప్రజలకు జీవనోపాధులను చూపించి నివాస సౌకర్యాలు కల్పించాలి. సైన్యంలో పనిచేసి వికలాంగులైనవారికి తర్ఫీయతు నిచ్చి వారికి ఉద్యోగాలు చూపించాలి. ప్రజలకు ఆర్థికసైన్యంలేకుండా స్థిరద్రవ్యాధారములను భీమాపద్ధతి ననుసరించి కల్పించుటకొరకై నాబ్రిటిషుమంత్రులు కొన్ని పద్ధతులను మీకు నివేదించగలరు. ఆవిషయం మీరందరూ చర్చించి కర్తవ్యం నిర్ణయించండి. శత్రువుల దుర్నయములవల్ల గాని, జనసమ్మర్దంవల్ల గాని దురవస్థలో ఉన్నట్టియు బాగుచేయవలసినట్టియు ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. అట్టివాటిని బాగు చెయ్యాలి. ఆ విషయమై నామంత్రులు కొన్నిప్లానులను పద్ధతులను సూచిస్తారు.

Distributors:

For Andhra
Poorna Pictures, Bezwada.

For Mysore, Nizams & Ceded Districts:
Chandra Films Ltd, Bangalore City.

ఆంధ్రా ఆయిల్ ఎక్సుపెల్లర్లు

END DRIVE EXPELLER

సోలారు టైపు



బలిష్టమైన భాగములు.

సులభమైన పనితనము.

నూనె చాలహెచ్చుగా యిచ్చును.

దిగుబడికి గ్యారంటీ ఇవ్వబడును.

ఇంతవరకు యే ఎక్సుపెల్లర్సులోను వుపయోగించనటువంటి స్పెషల్ వరం డ్రైవు అమర్చబడినందున చులకనగా నడపడమే కాకుండా పవరు చాలా తక్కువగా తీసుకొని హెచ్చుపని యిచ్చును. బిలిల్ వీల్సు అవసరములేదు.

ఎక్సుపెల్లర్సు బెజవాడ స్టాకునుంచి వెంటనే డెలివరి యివ్వబడును.

మాన్యుఫ్యాక్చరర్సు:

డైమండు మెషినరీ మాన్యుఫ్యాక్చరింగు వర్క్సు, బెజవాడ.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:

ఆంధ్రా యింజనీరింగు కంపెనీ, బెజవాడ.

ప్రొప్రయిటరు:—సి. వి. రెడ్డి, బి. ఏ.

"లాభంలేదు! నాశక్తి ఉడిగింది!"



నేను పూర్తిగా అలిసిపోయినాను. సరిగాఆడలేను. నామూలంగా నీఆటకూడా పాడవుతుంది అని తనస్నేహితుడికి చెప్పగలవారు నిజాయితీ మనిషి. అటువంటిధైర్యం మీకున్నదా? మీ శక్తి యావత్తూ ఉడిగిపోయిందని మీ ఆఫీసు యజమానితో అసలు చెప్పగలరా?

రేపటికల్లా మరోమనిషికండి!

అలంబిక్‌వారి నెర్విటోన్ మిమ్ము ఇటువంటి దుర్గతినుండి తప్పక రక్షించగలదు. ఇంతకంటెకూడా ముఖ్యమైనదేమంటే, నిస్సత్తువ ఎర్పడి మీ ఆరోగ్యం భగ్నంఅయే చిహ్నాలు కనిపించినస్థితిలో అది మీకు నూతనారోగ్యమూ, శక్తీ చేకూర్చగలదు. అది నరాలను సరిచెయ్యటంలో పెట్టిందిపేరు గనుక "నరాల మీద జీవించటం" అనే దుస్థితిని సరిచెయ్యగలదు. రుగ్మత ఏర్పడేవరకూ అశ్రద్ధచేయక మీ ఆరోగ్యంలో లోపం కలిగినట్టు తోచినయెడల వెంటనే నెర్విటోన్ పుచ్చుకోటం ప్రారంభించి దానితోపాటు అధికంగా విశ్రాంతికూడా తీసుకోండి.

నెర్విటోన్

నిస్సత్తువను హరించి బలంచేకూర్చును

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ లిమిటెడ్, బరోడా

6L 214

వేజీలు **వస్తుగుణప్రకాశిక** వెల
1168 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లగ్రంథములతో మూలికలపేర్లను, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పమహౌషధయోగములు, పీనసవైద్యకమతము ననుసరించి గుణములు ఆకర్షింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపుసెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసికి

'PSG' సెంట్రిఫ్యూగల్ పంపులు



వ్యవసాయమునకు నీటి సదుపాయము చేయు పరికరములలో శ్రేష్ఠమైనది.

'PSG' వారిచే తయారు చేయబడిన యంత్రములన్నియు శ్రేష్ఠమైనవి.

చాలకాలము పనిచేయును, గట్టిగా నుండును.

పి.ఎస్.జి. & సన్సు ఛారిటీ ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్,
పీలమేడు, - - - - కోయంబత్తూరు.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T., Madras.

ఆంధ్ర వాణిజ్య సంఘం

మదరాసు, నవంబరు 24:—

ఆంధ్రవాణిజ్యసంఘం యాజమాన్యమున రేపు (26) సాయంకాలం 5-30 గంటలకు గోకలేహాలులో శ్రీ సామివెంకటాచలంశెట్టిగారి అగ్రక్షతను పౌరసభజరుగును. మద్యపాననిషేధ చట్టం రద్దు, అమ్మకపు పన్ను పెంపకం గూర్చి పలువురు ప్రముఖు లుపన్యసించెదరు.

ప్రభుత్వ టెక్నాలజీస్కూలు ఆంధ్ర విద్యార్థుల సంఘం

మద్రాసు, నవంబరు 25:—

పై సంఘం యాజమాన్యమున శ్రీ కే. వి. సుబ్బరావుగారు రేపు 26 వ తేదీ సాయంత్రం 6 గం॥ స్కూలు హాలులో ఇంజనీర్ల వృత్తి గూర్చి ఉపన్యసింతురు. రావు బి॥ బి. ఆర్. సోమయాజులుగారు అధ్యక్షత వహిస్తారు.

మద్రాసు గవర్నరు

మధుర, నవంబరు 25:—

మద్రాసు గవర్నరగు సర్ ఆర్థర్ హోప్‌గారు సిబ్బందితో సహా నేటి ఉదయము స్పెషల్ ట్రెయినులో నిచ్చటికి వచ్చిరి.